KR TV


# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

## నేటిమాట

" అహంకారం ప్రతీ ఒక్కరినుండి,
ఆఖరికి భగవంతుడి నుండీ,
దూరం చేస్తుంది, కాబట్టి
అహంకారాన్ని వదిలివేయండి."

-అబ్దుల్ కలాం



Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :22 | ఆదివారం ,22 డిసెంబర్ 2024 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# తెలంగాణ ప్రభుత్వం వర్సస్ సినీ ఇండస్ట్రీ

(శ్రీధర్ యాలాల - సీనియర్ జర్నలిస్ట్)

- సినిమా ఇండస్ట్రీపై రేవంత్ కి ఎందుకు అంత కసి
- పుష్ప 2 ఈవెంట్ లో రేవంత్ పేరు మరిచిన అల్లు అర్జున్
- రేవంత్ ఇగో హర్ట్ అయి అల్లు అర్జున్ అరెస్ట్
- అసెంబ్లీ లో అల్లు అర్జున్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు
- ఇప్పటివరకు ముఖ్యమంత్రులు అంతా సినీ ఇండస్ట్రీతో సత్సంబంధాలు
- కేసీఆర్, కేటీఆర్ తో తరచూ భేటీ
- ఒకరిద్దరు మినహా రేవంత్ ని కలిసినవాళ్ళు లేరు
- రేవంత్ బర్త్ డే కి సినీ ఇండస్ట్రి నుండి ఒక్కరంటే ఒక్కరూ కూడా విషెస్ చెప్పలేదు
- గద్దర్ అవార్డుల విషయంలో సినీ ఇండస్ట్రి నుండి వ్యతిరేకత
- మంత్రికి కేటీఆర్ మీద కోపముంటే మధ్యలో నాగార్జున పరువును రోడ్డు మీదకు ఎందుకు లాగారు
- సమంతపై మంత్రి అనుచిత వ్యాఖ్యలు
- ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా కూల్చివేత
- పుష్ప 2 బెనిఫిట్ షో కి అత్యధికంగా పెంచకోడానికి పర్మిషన్ ఇచ్చిందే రేవంత్
- టికెట్ రేట్లు అంతా పెంచారు అని విమర్శించడం విడ్డూరం




సీఎంగా రేవంత్ ఉన్నంతకాలం తెలుగు సినీ ఇండస్ట్రీకి గడ్డు పరిస్థితులు తప్పవేమో అనే ప్రచారం పెరిగిపోతోంది. టికెట్ల రేట్ల పెంపు ఉండదు, బెనిఫిట్ షోలుండవని రేవంత్ చేసిన ప్రకటన సినీపెద్దల గుండెల్లో రైళ్ళు పరిగెట్టిస్తాయనటంలో సందేహంలేదు. అలాగే ఎప్పటి నుండో సినీ ఇండస్ట్రి ఆంధ్ర ప్రదేశ్ కి తరలిపోతుందన్న ఊహాగానాలు ఉన్నాయి. ఇప్పుడు ఇక్కడ ఉన్న ప్రభుత్వ వైఖరితో నిజంగానే తరలిపోయే ప్రమాదం ఉంది. హైడ్రాతో రియల్ ఎస్టేట్ డమాల్.. ఫార్ములా ఈ రేస్ తో అంతర్జాతీయంగా హైదరాబాద్ బ్రాండ్ కి ముప్పు, ఇప్పుడు సినీ ఇండస్ట్రి తరలిపోతే ఆర్థికంగా హైదరాబాద్ దెబ్బ తినే ప్రమాదం పొంచి ఉంది.

2లో

▸▸ రేవంత్‌కు అల్లు అర్జున్ స్ట్రాంగ్ కౌంటర్..?
▸▸ నేను రోడ్ షో చేయలేదు
▸▸ రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం
▸▸ నా లక్ష్యమే థియేటర్ కొచ్చినవాళ్లని ఎంటర్‌టైన్ చేయించాలని
▸▸ క్యారెక్టర్ అసాసినేషన్ చేస్తున్నారు
▸▸ ఏ పోలీసు నాకు ఏం చెప్పలేదు
▸▸ థియేటర్‌లో ఉన్నప్పుడు జరిగిందని అనడం అసత్య ఆరోపణ
▸▸ లీగల్ కారణాల వల్లనే శ్రీతేజ్ ను పరామర్శించలేకపోయాను




▸▸ అల్లు అర్జున్ పై అసెంబ్లీ సాక్షిగా తీవ్ర స్థాయిలో విమర్శలు
▸▸ సినీనటుడిని అరెస్ట్ చేస్తే ఇంత రాద్ధాంతం
▸▸ అల్లు అర్జున్ వల్లే తొక్కిసలాట
▸▸ సెలబ్రిటీలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని పోలీసులు చెప్పినా వినలేదు
▸▸ పోలీసుల పట్ల హీరో అల్లు అర్జున్ దురుసు ప్రవర్తన
▸▸ ఒక్క టికెట్ రూ.12 వేలు
▸▸ ఒక్క రోజు హీరో జైలుకు వెళ్తే.. పరామర్శలకు క్యూ కట్టారు
▸▸ చనిపోయిన అమ్మాయి కుటుంబాన్ని పరామర్శించారా?

హైదరాబాద్ ,21డిసెంబర్ (క్రాంతి న్యూస్)

తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ రియాక్ట్ అయ్యారు. తాజాగా పెట్టిన ప్రెస్‌మీట్‌లో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమంటూ బన్నీ చెప్పారు. అసలు తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తారని అనుకోలేదంటూ అల్లు అర్జున్ అన్నారు. అసలు తన క్యారెక్టర్ ఏంటో అందరికీ తెలుసని కానీ ఈరోజు తన క్యారెక్టర్‌ని కించపరిచారంటూ బన్నీ అన్నారు.

మిమ్మల్ని వెయిట్ చేయించినందుకు సారీ.. నేను చెప్పేది ముఖ్యమైన విషయం కాబట్టి కాస్త టైమ్ తీసుకున్నాను.. ముందుగా అందరికీ నమస్కారం.. ఇది పూర్తిగా ఓ యాక్సిడెంట్.. ఎవరి తప్పూ లేదు.. పోలీస్ కూడా ప్రొటెక్షన్ ఇవ్వాలని.. థియేటర్ వాళ్లు జాగ్రత్తలు చూశారు.. ఇలా జరిగినందుకు వాళ్ల భర్తకి..తండ్రికి అందరికీ నా సానుభూతి వ్యక్తం చేస్తున్నాను.. ఇలాంటి విషయాల్లో నేను చాలా బాధపడుతున్నాను.. నా లక్ష్యమే థియేటర్ కొచ్చినవాళ్లని ఎంటర్‌టైన్ చేయించాలని.. థియేటర్ అనేది ఓ గుడి.. నా కంటే బాధపడే వాడు ఉంటాడా.. శ్రీతేజ్ ఎలా ఉన్నాడా అనేది ప్రతి గంటకి నాకు తెలుస్తుంది.. మెయిన్ రీజన్ ఏంటంటే.. నేను ఎవరినీ బ్లేమ్ చేయట్లేదు.. ఆరోపణలు చాలా ఉన్నాయి.. ఎవరినీ బ్లేమ్ చేయాలని నాకు లేదు.. మాకు స్పెషల్ రేట్లు ఇచ్చినందుకు మేము చాలా కృతజ్ఞతతో ఉన్నాం..ఇది ఖచ్చితంగా అవమానించడం.. క్యారెక్టర్ అసాసినేషన్.. చాలా రాంగ్ ఇన్ఫర్మేషన్ వస్తుంది.. నేను సినిమా చేసి అది చాలా పెద్ద సక్సెస్ అయి ఉండి.. నా సెలబ్రేషన్స్ అన్నీ క్యాన్సిల్ చేసేసుకొని ఇంత బాధపడుతుంటే.. అసలు ఎక్కడికీ వెళ్లలేకపోతున్నాను.. నా సినిమా థియేటర్‌లో ఎలా ఉందో కూడా చూడలేకపోయాను.. అయిందేదో అయింది మన తప్పేమీ లేదు.. అంటే డైరెక్ట్ ఇన్వాల్ మెంట్ లేదు.. నేను ఫర్లేదు అన్నానంట. దేశం ముందు నా క్యారెక్టర్ అసాసినేషన్ అనా..

2లో

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతుందన్నారు. సంధ్య థియేటర్ సిబ్బంది ఈ నెల 2న చిక్కడపల్లి పీఎస్‌లో దరఖాస్తు చేశారని.. ఈ నెల 4న పుష్ప-2 విడుదలవుతుందని చెప్పారన్నారు. హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని అందులో పేర్కొన్నారని.. బందోబస్తు కావాలని పోలీసులను థియేటర్ యాజమాన్యం కోరిందన్నారు. ఈ నెల 3న సంధ్య థియేటర్ రాసిన లేఖకు పోలీసులు రాతపూర్వక సమాధానం ఇచ్చారని, సంధ్య థియేటర్‌కి వెళ్లి రావడానికి ఒకే మార్గం ఉందని చెప్పారన్నారు. థియేటర్ చుట్టు పక్కల ఇతర థియేటర్లు, రెస్టారెంట్లు ఉన్నాయని.. థియేటర్ పరిసరాల పరిస్థితుల దృష్ట్యా సెలబ్రిటీలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని పోలీసులు చెప్పినట్లుగా సీఎం పేర్కొన్నారు.

వచ్చే జనాలను నియంత్రించడం సాధ్యం కాదని చెప్పారని.. సంధ్య థియేటర్ యాజమాన్యం ఇచ్చిన లేఖను పోలీసులు తిరస్కరించారన్నారు. ఈ నెల 2న థియేటర్ యాజమాన్యం లేఖ ఇస్తే 3న తిరస్కరించారని.. వాహనం రూఫ్‌టాఫ్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీ చేశారని.. హీరో, హీరోయిన్, ప్రొడ్యూసర్ థియేటర్‌కు రావొద్దని చెప్పామన్నారు. థియేటర్‌కు ఉన్నది ఒకేదారి.. వేలాది మందిని నియంత్రించలేమని చెప్పారని, పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా రాత్రి 9.30 సమయంలో హీరో థియేటర్‌కు వచ్చారన్నారు.


## సినీ ఇండస్ట్రీకి సీఎం రేవంత్ షాక్..!

అల్లు అర్జున్ వ్యవహారంలో సినీ ప్రముఖులు వ్యవహరించిన తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్, సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీ వేదికగా స్పందించారు. హీరోను పీఎస్‌కు తీసుకెళ్తుంటే కొందరు నేతలు నన్ను తిడుతూ పోస్టులు పెట్టారన్నారు.

2లో

## బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం
# రాజీనామా చేస్తాం : కేటీఆర్

▸▸ కేటీఆర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య మాటల యుద్ధం
▸▸ 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే బీఆర్ఎస్ రాజీనామా
▸▸ బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్
▸▸ వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే... రాజకీయ సన్యాసం
▸▸ వానకాలం రైతుబంధు ఎగ్గొట్టారు
▸▸ రైతుబంధు పథకానికి ఉరి వేయబోతున్నారు
▸▸ ఇదేనా రేవంత్.. నువ్వు తీసుకొచ్చిన మార్పు



హైదరాబాద్ ,21డిసెంబర్ (క్రాంతి న్యూస్):
శాసనసభలో రైతుభరోసాపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది.

2లో

## గొంతు పెంచినా.. అరిచినా.. గీపెట్టినా.. ఎవరు నమ్మరు - హరీష్ రావు



5లో



8లో

### రామ్‌గోపాల్ వర్మకు లీగల్ నోటీసులు



4లో

### పవన్ కళ్యాణ్‌కు సీబీఐ మాజీ జేడీ ట్వీట్..



3లో

### నిలకడగా శ్రీతేజ్ ఆరోగ్యం కిమ్స్ వైద్యులు



4లో

### గుంటూరు ట్రాఫిక్ పోలీసుల వినూత్న ప్రచారం..



8లో

### 'బలగం' తర్వాత నాపై ఒత్తిడి పెరిగింది

# ప్లవరనుకుంటివా.. ఫైర్

మొదటి పేజీ తరువాయి

నా మీద అసత్య ఆరోపణలు చేస్తే ఎంత బాధగా ఉంటుంది.. దురదృష్టకరం ఇది.. నాకు ఒక రెస్పాన్సిబులిటీ ఉంటుంది.. నా 3 ఏళ్ల కష్టాన్ని థియేటర్లో చూడాలని అనుకున్నాను.. నేను 20, 30 ఏళ్లుగా అదే థియేటర్‌కి వెళ్తున్నా.. ఎప్పుడూ ఏం ఇలాంటివి అవ్వలేదు.. నేను వెళ్లేటప్పటికీ పోలీసులే అవన్నీ క్లియర్ చేస్తున్నారు.. పర్మిషన్ ఉంది కాబట్టే నేను ముందుకెళ్లాను.. రోడ్ షో చేసినట్లు చెప్పారు.. అది తప్పు.. థియేటర్ అక్కడ ఉంది.. కారు వెళ్తూ ఆగిపోయింది.. నేను కనబడితే కానీ వాళ్లు వెళ్లరు.. నేనే కాదు ఎవరైనా అదే చేస్తారు.. వాళ్లకి తృప్తి కలిగితేనే వాళ్లు కదులుతారు.. అంతమంది నా కోసం వస్తే నేను ఎందుకు అగౌరంవాగా చేస్తా.. నేను వాళ్లని వెళ్లమనే చెప్పా.. థియేటర్‌కి వెళ్లిన తర్వాత.. నా వరకూ ఎవ్వరూ రాలేదు.. ఏ పోలీసు నాకు ఏం చెప్పలేదు.. నా మేనేజ్‌మెంట్ మాత్రమే ఓవర్ క్రౌడ్ అని చెప్పారు.. మేమంతా వెళ్లిపోయాం.. ఆ తర్వాతి రోజు నాకు తెలిసింది.. ఇలా ఒక లేడీ చనిపోయింది.. నేను షాకయ్యా.. తర్వాతి రోజు వరకూ నాకు తెలీదు.. ఎందుకంటే నేను నా భార్య, కూతురు, కొడుకు థియేటర్‌లోనే ఉన్నారు.. అసలు థియేటర్‌లో ఉన్నప్పుడు ఇది జరిగిందని తెలిసినా నేనున్నాను అనడం అసత్య ఆరోపణ..

నేను వెంటనే బన్నీ వాసుకి ఫోన్ చేసి వెంటనే కలవమని చెప్పాను.. వాసు నేను వస్తానంటే మీరు రావద్దు అన్నాడు.. ప్రాబ్లమ్ అవుతుందని చెప్పాడు.. అందుకే నేను వెయిట్ చేస్తున్నా.. వాళ్లు నా మీద కేసు పెట్టారు.. అని తెలియగానే కలవకూడదని చెప్పి చెప్పారు.. అందుకే ఆగాను.

ఎవరో వైజాగ్‌లో చనిపోతేనో.. చిరంజీవి గారి ఫ్యాన్స్, కళ్యాణ్ గారి ఫ్యాన్స్.. ఎవరో చనిపోతేనే నేను వైజాగ్, విజయవాడ వెళ్లినవాడిని.. నా ఓన్ ఫ్యాన్స్ నా థియేటర్‌లో చనిపోతే కలవాలని నాకు ఉండదా.. లీగల్‌గా నన్ను కట్టేశారు.. నేను స్పందించలేదని చెప్పడమేంటి.. అందుకే నెక్ట్స్ వీడియో పెట్టా.. డబ్బు కోసం కాదు మేటర్.. మేమ అన్ని సెలబ్రేషన్స్ అన్నీ క్యాన్సిల్ చేసేశాం.. డాడీ మీరు వెళ్లి కలవండి అన్నా.. స్పెషల్ పర్మిషన్ తీసుకోమని వెళ్లమని చెప్పా.. నేను ఎన్ని అయినా తీసుకోగలను. తట్టుకోగలను.. కానీ ఇలాంటి లో పాయింట్‌లో ఇలాంటి ఆరోపణలు చేయడం తగదు..

నేను సినిమాలు చేసేదే మీరు థియేటర్‌కి వచ్చి ఎంజాయ్ చేయాలని.. నేను ఎంత బాధపడతాను.. ఆ అబ్బాయికి ఓ ఫిక్సిడ్ డిపాజిట్ చేద్దామని అలా ఎన్నో సార్లు మాట్లాడుకున్నాం.. నాకు కూడా అదే వయసు కొడుకు ఉన్నాడు కదా.. నేను కూడా నాన్ననే కదా.. ఎప్పటికప్పుడు.. తన వారితో బాధిత యువకుడు ఎలా ఉన్నాడో తెలుసుకుంటునే ఉన్నానన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం లీగల్ కారణాల వల్లనే శ్రీతేజ్ ను పరామర్శించలేకపోయానన్నారు. ఆ కుటుంబానికి మాత్రం.. తాము అండగా ఉంటామని అల్లు అర్జున్ స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అల్లు అర్జున్ సినిమాకు రావడం.. పోలీసులు చెప్పిన కూడా వెళ్లక పోవడం వల్ల ఈ ఘటన జరిగిందన్నారు. పోలీసులు వెళ్లమన్నా.. కారులో కూర్చుని మరల లేచీ.. ఓపెన్ టాప్ వెహికిల్ లో కూర్చుని రోడ్ షో నిర్వహించారన్నారు. అందుకే ఈ ఘటన జరిగిందన్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# సినీ ఇండస్ట్రీకి సీఎం రేవంత్ షాక్..!

మొదటి పేజీ తరువాయి

రూ.30వేల ఉద్యోగం చేసుకునే వ్యక్తి రూ.12వేలతో సినిమా టికెట్లు కొని సినిమాకు వెళ్లారని.. కుమారుడు అల్లు అర్జున్ అభిమాని అని సినిమాకు తీసుకెళ్లాడన్నారు. సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని సీఎం ఆరోపించారు.

11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లలేదని.. బాధిత కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే.. సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని.. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్ను పోయిందా..? కాళ్లు పోయాయా? చేతులు పోయినవా..? కిడ్నీలు కరాబైనయా? ఎందుకు వెళ్లారు? అక్కడ ఒక తల్లి చనిపోయింది.. కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు.. ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా? ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. తాను సినిమా ప్రముఖులకు ఒక విషయం స్పష్టంగా చెబుతున్నానన్నారు. అమానవీయ ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని.. సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి.. డబ్బులు సంపాదించుకోవాలన్నారు.

ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోవాలని.. షూటింగ్‌లకు సంబంధించిన ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండన్నారు. ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని.. నేను కుర్చీలో ఉన్నంత వరకు ఇలాంటి ఘటనలు జరుగనివ్వన్నారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని.. తెలంగాణ ప్రజల ప్రాణాలు కాపాడటమే నా బాధ్యత అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినీ ప్రభుత్వం వదిలిపెట్టదని స్పష్టం చేశారు.

## ఇకపై టికెట్ల పెంపు.. బెనిఫిట్ షోలు బంద్..

### అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి ప్రకటన

ఇకపై సినిమా విడుదలకు ముందు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. టికెట్ల రేటు పెంపునకు కూడా అనుమతి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. శనివారం నాడు మంత్రి శాసన సభలో మాట్లాడుతూ.. ఇక మీదట హీరోలు కూడా థియేటర్లకు వెళ్లవద్దని సూచించారు.

పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి ఈ డబ్బులు అందజేస్తామని పేర్కొన్నారు. తొక్కిసలాలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్ వైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రేవతి కుటుంబానికి పరిహారం ఇస్తానని చెప్పి అల్లు అర్జున్ హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు.

మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి కూడా సినిమాలకు ప్రత్యేక మినహాయింపులు ఉండవని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అల్లు అర్జున్ అంశంపై స్పందించిన రేవంత్ రెడ్డి.. ” సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి.. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందండి.. ప్రోత్సాహకాలు అందుకోండి.. షూటింగ్‌లకు ప్రత్యేక అనుమతులు తీసుకోండి.. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగిన తర్వాత ప్రత్యేక మినహాయింపులు ఉండవు” అని స్పష్టం చేశారు.

# ఎవడైతే నాకేంటి? తగ్గాల్సిందే

మొదటి పేజీ తరువాయి

నేరుగా థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లిపోతే ఈ ఘటన జరిగేదో లేదో నాకు తెలియదని.. ఎక్స్‌రోడ్ చౌరస్తా ముందు నుంచే రూఫ్‌టాఫ్ ద్వారా రోడ్‌షో చేస్తూ థియేటర్‌కు వచ్చారన్నారు. ఆ సమయంలో చుట్టూ ఉన్న ఎడెనిమిది థియేటర్లలోని అభిమానులు ఇక్కడికే వచ్చారని.. హీరో కారు లోపలకు పంపించేందుకు గేట్లు తెరిచారన్నారు. హీరోను కలిసేందుకు వేలాది ఒకేసారి థియేటర్ వైపు వచ్చారని.. ఆ సమయంలో జరిగిన ఘటనలో రేవతి చనిపోయారని తెలిపారు.

ఈ ఘటనలో తల్లి చనిపోయింది.. కుమారుడు చికిత్స పొందుతున్నాడని.. తోపులాటలో పిల్లాడికి బ్రెయిన్‌డెడ్ అయ్యిందని పేర్కొన్నారు. హీరో వద్దకు వెళ్లి చెప్పేందుకు ఏసీపీని కూడా థియేటర్ సిబ్బంది వెళ్లనివ్వలేదని.. థియేటర్ సిబ్బంది తీరుపై ఆగ్రహించి చివరకు హీరో వద్దకు వెళ్లారన్నారు. థియేటర్ నుంచి వెళ్లిపోవాలని హీరోను ఏసీపీ కోరారని సీఎం చెప్పారు. థియేటర్ బయట ఉన్న పరిస్థితి దృష్ట్యా డీసీపీ నేరుగా హీరో వద్దకు వెళ్లారని.. బయట ఒకరు చనిపోయారు.. మీరు వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారన్నారు. మీరు వెళ్లకపోతే పీఎస్‌కు తీసుకెళ్లాల్సి ఉంటుందని హీరోకు చెప్పారని.. రాత్రి 12 గంటలకు థియేటర్ నుంచి బయటకు వచ్చారన్నారు. తల్లి చనిపోయింది.. బాలుడు చావుబతుకుల మధ్య ఉన్నారని అల్లు అర్జున్‌కు చెప్పారన్నారు.

ఈ ఘటనలో కేసు నమోదు చేసి, కొంతమందిని అరెస్టు చేశారని చెప్పారు. ఘటన తర్వాత 11 రోజులు హీరో ఇంటికి వెళ్లారని.. కేసు నమోదు అయ్యిందని హీరోకు పోలీసులు చెప్పారన్నారు. ఘటనలో ఏ 11గా కేసు నమోదయ్యిందని చెప్పారని.. పోలీసుల పట్ల హీరో అల్లు అర్జున్ దురుసుగా ప్రవర్తించారని.. విచారణలో భాగంగా హీరోను పోలీసులు పీఎస్‌కు తీసుకెళ్లారన్నారు. హీరోను పీఎస్‌కు తీసుకెళ్తుంటే కొందరు నేతలు నన్ను తిడుతూ పోస్టులు పెట్టారన్నారు. రూ.30వేల ఉద్యోగం చేసుకునే వ్యక్తి రూ.12వేలతో సినిమా టికెట్లు కొని సినిమాకు వెళ్లారని.. కుమారుడు అల్లు అర్జున్ అభిమాని అని సినిమాకు తీసుకెళ్లాడన్నారు.

సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని సీఎం ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లలేదని.. బాధిత కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే.. సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని.. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్ను పోయిందా..? కాళు పోయాయా? చేతులు పోయినవా..? కిడ్నీలు కరాబైనయా? ఎందుకు వెళ్లారు? అక్కడ ఒక తల్లి చనిపోయింది.. కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు.. ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా? ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు.

# బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తాం : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది. సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం.. ఈ రోజు ఒక్క లాగ్ బుక్కులో అయినా.. 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభా పక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

గతంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని మంత్రి కోమటిరెడ్డి సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనే చెప్పారు. ఈ విషయాన్ని ఆయనను అడగాలని కాంగ్రెస్ సభ్యులకు సూచిస్తున్నాను. సభ వాయిదా వేసి నల్లగొండ జిల్లాకు వెళ్లి విద్యుత్ పరిస్థితులు పరిశీలిద్దాం. మంత్రి కోమటిరెడ్డి కోరినట్లు ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథపై చర్చ పెట్టండి.. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై కూడా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. మరో పది రోజులు సమావేశాలు పొడిగించాలని కోరుతున్నాను. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం దబ్బా కొట్టడం సబబా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటా.. రేవంత్‌కి కేటీఆర్ సవాల్

ఈ రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే.. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా వెంటనే ఇచ్చి రాజకీయ సన్యాసం తీసుకుంటానని అధికార పక్షానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ చేశారు. శాసనసభలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు రుణాలు తెచ్చుకోండి అని ఇదే రేవంత్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీపై మొదటి సంతకం పెడుతా అన్నారు. ఏకకాలంలో ఒకటే పెన్ స్ట్రోక్‌తో రుణమాఫీ చేస్తా అన్నారు. డిసెంబర్ 7న స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్‌లో రుణమాఫీ కోసం రూ. 49 వేల 500 కోట్లు అని చెప్పారు. ఎక్కడో సీఎం మాట్లాడుతూ.. ఒక్క సంవత్సరం కడుపు కట్టుకుంటే రుణమాఫీ చేసేస్తాం. రూ. 40 వేల కోట్లు కట్టేస్తాం అన్నారు. సీఎం రూ. 40 వేల కోట్లు అంటే.. కేబినెట్‌కు వచ్చే వరకు రూ. 31 వేల కోట్లు, బడ్జెట్‌కు వచ్చేసరికి రూ. 26 వేల కోట్లు అయింది. మొన్న జరిగిన పాలమూరు విజయోత్సవ సభలో రూ. 19 వేల కోట్లు అని సీఎం చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నాం.. ఈ రాష్ట్రంలో ఏ ఊరికైనా పోదాం.. కొండారెడ్డిపల్లే, సిరిసిల్ల, పాలేరు పోదాం.. వాళ్ల ఇష్టం. ఏ ఒక్క ఊరిలో నైనా వంద శాతం రుణమాఫీ జరిగిందని చెబితే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా వెంటనే ఇచ్చి రాజకీయ సన్యాసం తీసుకుంటాం. ఈ రకమైన బుకాయింపు, మోసం ప్రభుత్వానికి మంచిది కాదు. రుణమాఫీ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు.

రైతుబంధు ఎందుకు ఆగిపోతది అని రేవంత్ రెడ్డి అన్నారు. ఆ పథకం ఆపేందుకు హౌలాగాళ్లమా అని రేవంత్ రెడ్డి అన్నారు. మరి వానకాలం రైతుబంధు ఎందుకు ఎగ్గొట్టారు. ముఖ్యమంత్రి మాటల్లో ఇప్పుడు వారిని ఏమనాలి..? ఒక పంట కాదు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి. మేం కూడా మూడు పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. కౌలు రైతుకు, భూ యజమానికి రైతుబందు ఇస్తామన్నారు. తప్పకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. మొదటి వంద రోజుల్లోనే రైతుభరోసా ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదు. అప్పుడేమో అందరికి అని ఇప్పుడేమో కొందరికి అని కోతలు పెట్టారు. రైతుభరోసారకు బడ్జెట్‌లో రూ. 15 వేల కోట్లు కేటాయించారు. 70 లక్షల మంది రైతన్నలకు రూ. 23 వేల కోట్లు కావాలి. రైతుబంధు కోతలకు సిద్ధపడ్డ తర్వాతనే కేబినెట్ సబ్ కమిటీ వేశారు. మంత్రివర్గ ఉపసంఘం వేసి టైం పాస్ చేస్తున్నారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్టే.. ఇప్పుడు కూడా రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మేనిఫెస్టోలో కోతల గురించి ఎందుకు చెప్పలేదు. ఈ రాష్ట్రంలో కోటి పైచిలుకు పాన్ కార్డులు ఉన్నాయి. వీళ్లకు కట్ చేస్తామంటే ఎలా..? ఐటీ కట్టే వాళ్లకు కట్ చేస్తామంటే ఎలా..? రైతుబంధు పథకానికి ఉరి వేయబోతున్నారని మా అనుమానం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఇదేనా రేవంత్... నువ్వు తీసుకొచ్చిన మార్పు? సీఎంను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ.. ముఖ్యమంత్రిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఇదేనా రేవంత్.. నువ్వు తీసుకొచ్చిన మార్పును అని సీఎంను ప్రశ్నించారు కేటీఆర్.

పైసలతో దగదగమెరిసిన చేతుల్లోకి పురుగుల మందుల డబ్బాలు రావడమే మార్పా? ఆదాయంతో నిండిన ఆనందమయ జీవితాల్లోకి.. ఆత్మహత్య ఆలోచన చొరబడటమే మార్పా? రేవంత్...ఆటోడ్రైవర్లకు నువ్వు ఇస్తానన్న రూ. 12 వేల సాయమేది? రాహుల్ గాంధీ.. ఆటో వాలాలకు నీ ఆపన్నహస్తమేది? ఆటో డ్రైవర్లనే కాదు.. అన్ని వర్గాలను మోసగించారు! తెలంగాణను తడిగుడ్డతో గొంతుకోస్తున్నారు! ఇదే.. ఏడాది కాలంగా తెలంగాణ చూస్తున్న మార్పు! అని కేటీఆర్ విమర్శించారు.

# తెలంగాణ ప్రభుత్వం వర్సస్ సినీ ఇండస్ట్రీ

(శ్రీధర్ యాలాల – సీనియర్ జర్నలిస్ట్)

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం వర్సస్ సినీ ఇండస్ట్రీగా మారింది పరిస్థితి. అసలు తెలుగు సినిమా ఇండస్ట్రీతో రేవంత్ రెడ్డికి ఎక్కడ చెడింది ? ఇపుడిదే ప్రశ్న అందరిలోను పెరిగిపోతోంది. మామూలుగా ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా ఇండస్ట్రీ పెద్దలు మంచి సంబందాలే నెరుపుతారు. ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్ళు కూడా తెలుగు సినీఇండస్ట్రీ తో మంచి సంబంధాలనే కోరుకుంటారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రులుగా ఉన్నవారంతా ఇండస్ట్రీ పెద్దలతో బాగా సన్నిహితంగా ఉన్నవారే. అయితే రేవంత్ సీఎం అయిన దగ్గర నుండి ఇండస్ట్రీ పెద్దలు ఎందుకనో చిన్నచూపు చూస్తున్నారనే ప్రచారం ఉంది. ఎందుకంటే రేవంత్ ను ఇండస్ట్రీలోని పెద్దలు కలిసిన దాఖలాలు చాలా తక్కువనే చెప్పాలి. ఇండస్ట్రీలోని పెద్దలు బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్, కేటీఆర్ లేదా సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తో తరచూ భేటీ అయ్యేవారు.

ఎవరికి ఏ అవసరమో తెలీదు కాని భేటీలైతే గత ప్రభుత్వంలో రెగ్యులర్ గా జరిగేవి. అయితే అలాంటి భేటీలు గడచిన ఏడాదిలో జరిగినట్లు ఎక్కడా ప్రచారంలో లేదు. ఎవరైనా చిరంజీవి లాంటి వాళ్ళు ఒకళ్ళిద్దరు కలిస్తే ముఖ్యమంత్రయిన కొత్తలో రేవంత్ ను కలిసుండచ్చంతే. పైగా నంది అవార్డుల స్ధానంలో గద్దర్ అవార్డులు ఇవ్వబోతున్నట్లు రేవంత్ చేసిన ప్రతిపాదన లేదా ప్రకటనకు సినీ పెద్దల నుండి సానుకూలంగా స్పందన కనబడలేదు. పైగా కొందరు ఆఫ్ ది రికార్డుంటు వ్యతిరేకంగా మాట్లాడారు. రేవంత్ బర్త్ డే సందర్భంగా ఒక్కరంటే ఒక్కరూ కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పలేదు సరికదా ట్వీట్ కూడా చేయలేదు. అసలు సినీ ఇండస్ట్రీ రేవంత్ రెడ్డిని సిఎంగా కూడా అంగీకరించడం లేదు అన్న చర్చ జరుగుతుంది. పైగా ఇపుడు విషయం ఏమిటంటే అసెంబ్లీ శీతాకాల సమావేశాల చివరిరోజు శనివారం రేవంత్ మాట్లాడుతు పుష్ప 2 సినిమా హీరో అల్లుఅర్జున్ మీద విరుచుకుపడ్డారు. తాను సీఎంగా ఉన్నంతవరకు సినిమా టికెట్ల రేట్లు పెరగవు, ఏ సినిమాకూ బెనిఫిట్ షోలకు అనుమతులుండవని ప్రకటించారు. రేవంత్ తాజా ప్రకటన పరిశ్రమలోని పెద్దలను కలవరానికి గురిచేసేది అనటంలో సందేహంలేదు.

హీరోలకు అడిగినంత రెమ్యునరేషన్ ఇచ్చుకుని ఆ డబ్బులను తిరిగి జనాల నుండి బెనిఫిట్ షోలు, ప్రీమియర్ షోల పేరుతో టికెట్ల రేట్లను ఇష్టమొచ్చినట్లు పెంచుకుని రాబట్టుకుంటున్నారు. పుష్ప సినిమా విడుదల సందర్భంగా సంధ్యా థియేటర్లో తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో మహిళ చనిపోగా ఆమె కొడుకు కోమాలో ఉన్నాడు. అప్పటినుండి సినిమా యూనిట్ పై రేవంత్ బాగా మండిపోతున్నారు. అల్లుఅర్జున్ మీద కేసు నమోదుచేసి అరెస్టు చేయటం సంచలనమైపోయింది. సినిమా యూనిట్ మీద రేవంత్ కు ఎంత మంటుంటే అల్లు అర్జున్ మీద కేసుపెట్టి పోలీసులు అరెస్టుచేయగలరు ? అలాగే తొక్కిసలాట జరిగినపుడు థియేటర్లో అల్లు అర్జున్ ప్రవర్తనపైన అసెంబ్లీలో రేవంత్ చెప్పిన మాటలు ఇపుడు బాగా చర్చనీయాంశమవుతోంది.

అల్లు అర్జున్ను ఉద్దేశించి రేవంత్ మానవత్వంలేని మనిషి అని వర్ణించటం సంచలనమైపోయింది. రేవంత్ లోని మంట అల్లు అర్జున్ మీదేనా లేకపోతే మొత్తం సినీ ఇండస్ట్రీ మీదనా అన్న చర్చ ఇపుడు బాగా జరుగుతోంది. ఈ మధ్యనే అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా కూల్చేసింది. కన్వెన్షన్ సెంటర్ను కూల్చేయటం అప్పట్లో ఎంత సంచలమైందో అందరికీ తెలిసిందే. ఈ మధ్యనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతు సమంతను తన దగ్గరకు పంపించమని నాగార్జునపైన కేటీఆర్ ఒత్తిడి పెట్టారని చేసిన ఆరోపణలు ఎంత కలకలం సృష్టించాయో తెలిసిందే. సినీ ఇండస్ట్రీ నుండి నాగార్జునకు మద్దతుగా ప్రకటనలు వెలువడితే మంత్రిని రేవంత్ కనీసం మందలించను కూడా లేదు. మంత్రికి కేటీఆర్ మీద కోపముంటే మధ్యలో నాగార్జున పరువును రోడ్డు మీదకు లాగాల్సిన అవసరంలేదు.

కేటీఆర్ – కొండాసురేఖ వివాదంలో మంత్రి సమంతను ఎందుకు లాగిందో కూడా ఎవరికీ అర్ధంకావటంలేదు. ఇలాంటి వివాదం రేవంత్ స్ధానంలో ఇంకోళ్ళుంటే డీల్ చేసే విధానం మరోలాగుండేది. అయితే ఇక్కడున్నది రేవంత్ కాబట్టి అసలా వివాదాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. ఇలాంటి ఘటనలను చూసిన తర్వాత ఎక్కడో సినీ ఇండస్ట్రీతో రేవంత్ కు బాగా చెడిందన్న విషయం అర్ధమైపోతోంది. అయితే ఎక్కడ చెడిందన్నది అన్న ప్రశ్న మొదలైంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ఇగో హర్ట్ అయ్యింది. ఆ ఇగో వల్లే రేవంత్ రెడ్డి సినీ ఇండస్ట్రిపై పగ పట్టాడు అని విశ్లేషకులు అంటున్నారు. అసలు పుష్ప 2 బెనిఫిట్ షో కి అత్యధికంగా పెంచుకోడానికి పర్మిషన్ ఇచ్చిందే రేవంత్ సర్కారు. అలాంటి రేవంత్ రెడ్డి ఇప్పుడు టికెట్ రేట్లు అంతా పెంచారు అని విమర్శించడం విడ్డూరం.

ఏది ఏమైనా సీఎంగా రేవంత్ ఉన్నంతకాలం తెలుగు సినీ ఇండస్ట్రీకి గడ్డు పరిస్థితులు తప్పవేమో అనే ప్రచారం పెరిగిపోతోంది. టికెట్ల రేట్ల పెంపు ఉండదు, బెనిఫిట్ షోలుండవని రేవంత్ చేసిన ప్రకటన సినీపెద్దల గుండెల్లో రైళ్ళు పరిగెట్టిస్తాయనటంలో సందేహంలేదు. అలాగే ఎప్పటి నుండో సినీ ఇండస్ట్రి ఆంధ్ర ప్రదేశ్ కి తరలిపోతుందన్న ఊహాగానాలు ఉన్నాయి. ఇప్పుడు ఇక్కడ ఉన్న ప్రభుత్వ వైఖరితో నిజంగానే తరలిపోయే ప్రమాదం ఉంది. హైడ్రాతో రియల్ ఎస్టేట్ డమాల్.. ఫార్ములా ఈ రేస్ తో అంతర్జాతీయంగా హైదరాబాద్ బ్రాండ్ కి ముప్పు, ఇప్పుడు సినీ ఇండస్ట్రి తరలిపోతే ఆర్థికంగా హైదరాబాద్ దెబ్బ తినే ప్రమాదం పొంచి ఉంది. చూడాలి ఏం జరుగుతుందో

విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?

మన క్రాంతి తెలుగు దిన పత్రికలో

పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,


యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.

కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com

ఈమెయిల్: krtv.md@gmail.com

## భారీగా గోవా మద్యం స్వాధీనం

న్యూస్ డెస్క్, 21 డిసెంబర్ : కొత్త సంవత్సరం వేడుకల కోసం కొందరు వ్యక్తులు గోవా నుంచి పెద్ద మొత్తంలో మద్యం బాటిళ్లను తీసుక వెలుతున్నారనే సమాచారం మేరకు వికారాబాద్ ఎక్సైజ్ పోలీసులు వాస్కోడిగామా రైల్లో శనివారం తెల్లవారు జామున దాడులు నిర్వహించి 95 మద్యం బాటిళ్లను స్వాధీనంచేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన కొందరు యువకులు రానున్న కొత్త సంవత్సర వేడుకల కోసం మద్యం కొనుగోలుకు గోవా వెళ్లారు. తిరుగు ప్రయాణంలో గోవాలో మద్యం కొనుగోలు చేసుకొని వాస్కోడిగామా రైల్లో హైదరాబాద్ కు వస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న రంగారెడ్డి డివిజన్‌లోని వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయభాస్కర్, డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సైలు ప్రేమ్‌రెడ్డి, వీరాంజనేయులు సిబ్బంది రైల్లో తనిఖీలు చేపట్టారు. రైల్లోలోని నాలుగు బోగీల్లో దాడులు నిర్వహించి రూ. లక్ష విలువ చేసే 95 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.



## తెలంగాణలో కొత్తగా 2 కార్పొరేషన్లు, 12 మున్సిపాలిటీలు..

హైదరాబాద్, 21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణలో కొత్తగా 2 మున్సిపల్ కార్పొరేషన్లు, 12 మున్సిపాలిటీలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందుకు సంబంధించిన ప్రక్రియ తుది దశకు చేరుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలుగా ఉన్న మహబూబ్‌నగర్, మంచిర్యాలను కార్పొరేషన్లుగా అప్‌గ్రేడ్ చేయనున్నారు. వీటితో రాష్ట్రంలో మొత్తం కార్పొరేషన్ల సంఖ్య ప్రస్తుతం 13 ఉండగా.. వాటి సంఖ్య 15కు పెరగనుంది.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్, సంగారెడ్డి జిల్లా కోహిర్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, నారాయణపేట జిల్లా మద్దూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, ఖమ్మం జిల్లా ఏదులాపురం, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్, చేవెళ్లలను మున్సిపాలిటీలుగా మార్చనున్నారు. కొత్తగా పెంచిన మున్సిపాలిటీలతో రాష్ట్రంలో వాటి సంఖ్య 153కు పెరగనుంది.

పరిగి మున్సిపాలిటీలోని 6, నర్సంపేటలోని 7, శంషాబాద్‌లో 1, నార్సింగిలో 1 గ్రామాలను మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో... కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 6 గ్రామాలను మంచిర్యాలలో విలీనం చేయనున్నారు. అందుకు సంబంధించిన త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నాయి. కాగా ఈ పట్టణాలను కార్పొరేషన్లు, 12 మున్సిపాలిటీలుగా మార్చనుండటంతో మహర్దశ పట్టనుంది. ఆయా పట్టణాల అభివద్ధికి భారీగా నిధులు విడుదల చేసేందుకు అవకాశం ఉండటంతో వాటి రూపురేఖలు మారిపోనున్నాయి.

ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల అర్హత అంశంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులన్న నిబంధనను కొనసాగించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ రూల్‌ను మార్చాలంటూ పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ప్రతిపాదనను తాజాగా ప్రభుత్వం రిజెక్ట్ చేసింది. ఈ నిబంధన మినహా ఇతర అంశాలతో పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది. కాగా, ఏపీలో ఇద్దరు పిల్లల నిబంధనను ఇటీవల తొలగించిన సంగతి తెలిసిందే. కుటుంబ నియంత్రణ అవగాహనలో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో ఈ రూల్ తీసుకొచ్చారు.




## ప్రయాణికులకు తీపి కబురు

హైదరాబాద్, 21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చాక బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. గతంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజూ 12 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తే.. ప్రస్తుతం ఆ సంఖ్య 24 లక్షలకు పైగా చేరుకుంది. హైదరాబాద్ సిటీ బస్సుల్లో కాలు పెట్టేందుకు కూడా జాగా ఉండట్లేదు. ఇదీ కాక.. పాత బస్సులు మొరాయిస్తున్నాయి. దీంతో ఉన్న బస్సుల్లో రద్దీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ప్రయాణికులకు తీపి కబురు చెప్పింది. నగరంలో కొత్త బస్సులను తిప్పేందుకు సిద్ధమైంది. అదీ కూడా.. కాలుష్య రహిత ప్రజారవాణా దిశగా గ్రేటర్ ఆర్టీసీ అడుగులు వేస్తోంది.

ప్రస్తుతం నగరంలో డీజిల్ బస్సుకు కిలోమీటర్‌కు రూ.20 ఖర్చవుతుండగా.. ఎలక్ట్రిక్ బస్సులకు మాత్రం రూ.8 వ్యయం అవుతోంది. హైదరాబాద్ వ్యాప్తంగా 200 బస్సులు వేర్వేరు మార్గాల్లో తిప్పడం ద్వారా రోజువారీ వ్యయంలో 10–15శాతం వరకు ఖర్చు కలిసి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఛార్జింగ్ యూనిట్లు, ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తే ఆర్టీసీపై వ్యయభారం తగ్గటంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా విడతలవారీగా బస్సులు రోడ్డెక్కించేందుకు ఆర్టీసీ రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తోంది.

కొత్త ఏడాదిలో 300 బస్సులు నడపాలని గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ టార్గెట్‌గా పెట్టుకుంది. భవిష్యత్తులో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలన్న టార్గెట్‌తో ఆర్టీసీ అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో కొత్త ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు 10 ఎకరాల స్థలం కేటాయించాలని ఆర్టీసీ ప్రభుత్వానికి లేఖ రాసింది. స్థలం కేటాయింపు జరిగిన వెంటనే పనులు చేపట్టాలని ఆర్టీసీ యాజమాన్యం భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో 200 ఎలక్ట్రిక్ బస్సులు తిరుగుతున్నాయి. JBS, HCU, మియాపూర్, BHEL డిపోల్లో ఛార్జింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారు.

హయత్‌నగర్ ప్రాంతంలో ఈ నెలాఖరులోగా ఛార్జింగ్ యూనిట్‌ను పూర్తి చేయనున్నారు. జనవరిలో మరో 50 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను (మెట్రో ఎక్స్‌ప్రెస్) రోడ్డెక్కించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాణిగంజ్‌లో ఛార్జింగ్ యూనిట్‌ను మార్చిలోగా ప్రారంభించి మరో 100 బస్సులు తిప్పేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ బస్సులు అందుబాటులోకి వస్తే.. బస్సుల్లో రద్దీ తగ్గటంతో పాటుగా ప్రయాణికులు ఏ టెన్షన్ లేకుండా హ్యాపీగా కూర్చొని జర్నీ చేసే ఛాన్స్ ఉంటుంది.

## నిలకడగా శ్రీతేజ్ ఆరోగ్యం కిమ్స్ వైద్యులు

హైదరాబాద్, 21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): పుష్ప 2 సినిమా ప్రీమియర్ రోజున హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో.. రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ కోమాలోకి వెళ్లిన విషయం తెలిసిందే. డిసెంబర్ 4వ తేదీన జరిగిన తొక్కిసలాటలో 9 ఏళ్ల శ్రీతేజ్ జనాల కాళ్ల మధ్య నలిగిపోగా.. ఆక్సిజన్ అందకపోవటంతో కోమాలోకి వెళ్లాడు. పోలీసులు సీపీఆర్ చేసినా లాభం లేకపోవటంతో హుటాహుటిన కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగిన ఈరోజుకు 17 రోజులు గడుస్తుండగా.. ప్రస్తుతం శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందన్నది ఇప్పుడు అందరూ చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో.. కిమ్స్ ఆస్పత్రి వైద్యులు శ్రీతేజ్ హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. చిన్నారి శ్రీతేజ్ కోలుకుంటున్నట్లు కిమ్స్ వైద్యులు ప్రకటించారు. 2024, డిసెంబర్ 21వ తేదీ సాయంత్రానికి ఆరోగ్యం మెరుగుపడిందని.. ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు వివరించారు. వెంటిలేటర్ లేకుండానే శ్వాస తీసుకుంటున్నాడని వైద్యులు స్పష్టం చేశారు. కాకపోతే.. అప్పుడప్పుడు జ్వరం వస్తుందని.. త్వరలోనే పూర్తిగా కోలుకునే అవకాశాలు ఉన్నాయని డాక్టర్లు స్పష్టం చేశారు.శ్రీతేజ్ ఆరోగ్యం డిసెంబర్ 20 తో పోల్చితేడిసెంబర్ 21 న బాగానే ఉందని శనివారం విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో కిమ్స్ వైద్యులు ప్రకటించారు. మొదట్లో వెంటిలేటర్ ద్వారా చికిత్స అందించామని.. ఇప్పుడు వెంటిలేటర్ లేకుండా శ్వాస తీసుకుంటున్నాడని స్పష్టం చేశారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలు-2024

**సింగరేణియులు, పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరుపాల్గోని ఆనందించండి జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.శ్రీనివాస రావు**



భద్రాద్రి కొత్తగూడెం ,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): దక్షిణభారత దేశ ఇంధన వనరుల అవసరాలను తీరుస్తూ 136 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్దిలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను డిసెంబర్ 23 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ హాజరైతారని, ఈ వేడుకలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడ పత్రికను ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.శ్రీనివాస రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్ సి కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు మరియు పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డి జి




ఏం (పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎం జి.కె.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు .పోస్నెట్, సేవా కో–ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జూనియర్ కబడ్డీ బాలుర జట్టు ఎంపిక



భద్రాద్రి కొత్తగూడెం ,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోయే 50 వ అంతర రాష్ట్ర జూనియర్ బాలుర కబడ్డీ టోర్నమెంట్ కి 15 మందితో కూడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలుర జట్టును ఎంపిక చేశారు. ఈ సెలక్షన్ కి జిల్లా నలుమూలల నుండి 100 పైగా క్రీడాకారులు హాజరు అవ్వగా వారిలో అత్యుత్తమ్మ ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులును ఎంపిక చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్ వారికి స్పోర్ట్స్ మెటీరియల్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతు క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని, రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, ఐఎన్టియూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ప్రధాన కార్యదర్శి కె స్వాతిముత్యం, కోశాధికారి కూరాకుల నరేష్, సహాయ కార్యదర్శి ఈ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## శాసన మండలి పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు పై మంత్రి పొన్నం ప్రభాకర్

51 గ్రామాల విలీనం పై పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేయడం జరుగుతుంది

రిజర్వేషన్ల పెంపు పై డెడికేటెడ్ కమిషన్ వేసాం..దాని వల్ల భవిష్యత్ లో రిజర్వేషన్ల అమలు ఇబ్బంది ఉండదుమా మేనిఫెస్టో లో 42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు కేటాయిస్తమని చెప్పాంమా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పిన విధంగా జిత్ నా అబాధి ఉత్న ఇస్తాది ప్రస్తుతం సుప్రీం కోర్టు నిబంధనల్లో ఉన్న 50 శాతం రిజర్వేషన్లు పెంచడానికి రాజ్యాంగ సవరణ చేస్తామని చెప్పారుసామాజిక అంశాల విషయంలో రాజకీయ పార్టీలు సహకరించాలిసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుంది దీనిద్వారా ఎవరెంతో వారికంత సామాజిక న్యాయం జరుగుతుందిపేదవారికి అన్యాయం జరగకుండా అక్రమంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే హైడ్రా చర్యలు తీసుకుంటుందిభవిష్యత్ లో అలాంటి పరిస్థితి రాకుండా స్థానికులు ఆక్రమణకు గురైన సమాచారాన్ని ఇవ్వాలిసామాజిక రిజర్వేషన్లు పై 50 శాతం నిబంధనలు ఎత్తివేసి రిజర్వేషన్లు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది..

## సింగరేణి బొగ్గు రవాణాకు పూర్తి సహకారం

**డిమాండ్ మేరకు రేకులను అందుబాటులో ఉంచేలా చర్యలు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ హామీ**

భద్రాద్రి కొత్తగూడెం ,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): రానున్న రోజుల్లో థర్మల్ కేంద్రాల్లో బొగ్గు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు రవాణా సాఫీగా సాగేందుకు ఇకపై రోజుకు కనీసం 40 రేకులను అందుబాటులో ఉంచాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. దీనిపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సానుకూలంగా స్పందించారు. రైల్ నిలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయడం కోసం రోజుకు 40 రేకుల అవసరం ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ స్పందిస్తూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే ఎన్నో ఏళు ్లగా సమన్వయంతో సేవలు అందిస్తున్నాయని, ఇకపైనా డిమాండ్ మేరకు రేకులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా రెస్క్యూ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన సింగరేణి రెస్క్యూ టీం ముఖ్య అతిథిగా డి జి ఎమ్ ఆఫ్ సేఫ్టీ ఆఫీసర్ ఉజ్వల థా

రామగుండం,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలు జార్కండ్ రాష్ట్రంలోని కోల్ ఇండియా హెడ్ క్వార్టర్ దన్బాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ జనరల్ మైన్స్ ఆఫ్ సేఫ్టీ ఆఫీసర్ ఉజ్వల థా పాల్గొని బహుమతులు అందజేశారు. సింగరేణి సంస్థ నుండి పాల్గొన్న టీములు ద్వితీయ బహుమతిని పొందడంతో పాటు అనేక వ్యక్తిగత బహుమతులను కూడ గెలుపొందారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోని రెస్క్యూ సేవలలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్స్ ను ఘనంగా సన్మానించి బహుమతిని అందజేసారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరరావు సూపర్డెంట్ ఆఫ్ రెస్క్యూ మైన్స్, మాధవరావు ఇన్స్పెక్టర్, నరసింహమూర్తి తో పాటు 25 సంవత్సరాలు రెస్క్యూ సర్వీస్ పూర్తి చేసుకున్న పర్సన్స్ దొంత వెంకటేశ్వర్లు, చల్లా రవీందర్ రెడ్డి, ఎలిగేటి ఆనందం నీలం రవి, మహ్మద్ రఫీ భూతల లింగా రావు, కాంతల మల్లారెడ్డి, పెరాల శ్రీనివాస్, అకుల కృష్ణమూర్తి, కన్నం సాంబయ్య,తిరుమల రావు, జిల్లాల సమ్మిరెడ్డి, ఐత శ్రీనివాస్ , బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహ్మద్ ఖాసిం, కట్కూరి రవీందర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ఘనంగా మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహనరెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు.

## భారీగా పాల్గొన్న వైసీపీ కార్యకర్తలు జగన్ అభిమానులు




గుంటూరు,21 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):నియోజకవర్గ ఇంఛార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు.మంగళగిరి వైస్సార్ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన వైసీపీ క్యాడర్..మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 100 మంది జగన్ అభిమానులు రక్తదానం...ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి , ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వివిధ హెూదాలో ఉన్న నియోజకవర్గ నాయకులు అభిమానులు పాల్గొన్నారు....

## గుంటూరు ట్రాఫిక్ పోలీసుల వినూత్న ప్రచారం.. యముడు, గణేశుడు వేషాధారణతో అవగాహన

గుంటూరు,21 డిసెంబర్ (టీజీ 24): ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచేందుకు ఏపీలోని గుంటూరు పోలీసులు వినూత్న తరహాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యమధర్మరాజు, గణేశుడి అవతారంలో వాహనదారులకు అవగాహన కల్పించడం స్థానికులను ఆలోచింప జేసింది. ముఖ్యంగా రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో ద్విచక్ర వాహనదారులు చనిపోతున్నారని, అందుకు గల కారణాలను వివరిస్తూ గుంటూరు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే ప్రాణ నష్టాలను వివరించే ప్రయత్నం చేశారు. హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి వచ్చిన ద్విచక్రవాహనదారుడిని ఆపి యమధర్మరాజు వేషంలో ఉన్న వ్యక్తి వద్ద యమపాశాన్ని అతడి చేతికి, మెడకు వేసి నరకానికి తీసుకెళ్తున్నట్లు అవగాహన కల్పించారు. అదేవిధంగా హెల్మెట్ ధరించిన ద్విచక్రవాహనదారుడికి గణేశుడు ఆశీర్వదించే కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్

నరసరావుపేట,21 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రకాష్ నగర్ లో 10 వార్డ్ లో బస్టాండ్ వెనక నుంచి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేయడం జరిగినది ,ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు గారు ,ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు అన్నారు. శనివారం కమిషనర్ జస్వంత్ రావు గారు . ఆర్డీవో మధులత గారు అధికారులతో కలిసి ఏపి ఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో చుట్టుపక్కల పరిశీలించిన ఎమ్మెల్యే గారు స్వచ్ఛ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు కృషి చేస్తున్న అన్నారు మన ఎమ్మెల్యే" డా" చదలవాడ అరవింద బాబు గారు, ఈ కార్యక్రమం లో %ూూూ% ఆర్టీసీ సిబ్బంది కూడా పాల్గొన్నారు



# ఆంధ్ర



# పవన్ కళ్యాణ్‌కు సీబీఐ మాజీ జేడీ ట్వీట్..

న్యూస్ డెస్క్,21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద ప్రశంసల వర్షం కురుస్తోంది. సూర్యుడు కూడా వెళ్లలేని చోటుకు పవన్ కళ్యాణ్ వెళ్తున్నారంటూ సోషల్ మీడియాలో అభినందనల వెల్లువ కొనసాగుతోంది. గిరిజన గ్రామాల్లో డోలీ మోతలకు స్వస్తి పలికేందుకు మన్యం ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలలో రోడ్ల నిర్మాణ పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపనలు చేస్తున్నారు. కొండ గ్రామాల్లో పర్యటిస్తూ వారి బాధలు, సమస్యలు వింటున్నారు. ఈ నేపథ్యంలో సీబీఐ మాజీ జేడీ, జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినారాయణ పవన్ కళ్యాణ్ మీద ప్రశంసలు కురిపించారు. ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు.

"పవన్ కళ్యాణ్ గారు.. మారుమూల గిరిజన గ్రామాల్లో మీ పర్యటనకు అభినందనలు. గిరిజనుల అభివృద్ధి పట్ల మీ నిబద్ధత అభినందనీయం. గిరిజనుల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ఆర్టికల్ 46, 244, 244A, 275(1) వంటి నిబంధనలు ఉన్నాయి. అలాగే విద్య, భూహక్కులు, సంక్షేమం మీద దృష్టిపెట్టాలి. గిరిజనుల అభివృద్ధి కోసం ట్రైబల్ సబ్ ప్లాన్, కేంద్రం ప్రత్యేక సాయం, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ పథకాలు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్స్ వంటి వాటి నుంచి నిధులు రాబట్టే ప్రయత్నం చేయాలి. మీ నాయకత్వంలో ఇవన్నీ సక్రమంగా అమలవుతాయని.. అత్యంత అట్టడుగున ఉన్న వారికి కూడా వీటి ఫలాలు అందుతాయని ఆశిస్తున్నా..". అంటూ సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ ట్వీట్ చేశారు.

మరోవైపు శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బల్లగరువు, గుమ్మంతి గ్రామాల్లో పర్యటించిన పవన్ కళ్యాణ్.. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంత ప్రజల ఆవేదన, బాధ తెలుసుకునేందుకే పర్యటనకు వచ్చానన్న పవన్ కళ్యాణ్.. ఎన్నికలు కోసమో, ఓట్ల కోసమో తాము పనిచేయడం లేదన్నారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక సౌకర్యాల కల్పనకు ఏటా రూ.350 కోట్లు కేటాయిస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇక ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ భాగస్వామిగా ఉన్నారంటే.. ప్రతి గిరిజన యువకుడూ భాగమైనట్లేనని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

# వైభవంగా భవానీ దీక్షా విరమణలు

### సజావుగా ఆధ్యాత్మిక శోభతో తొలిరోజు కార్యక్రమం

### ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా నిరంతర పర్యవేక్షణ

### భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ,21 డిసెంబర్ (క్రాంతి న్యూస్): ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో భవానీ దీక్షల విరమణ కార్యక్రమం తొలిరోజు శనివారం వైభవంగా ఆధ్యాత్మిక శోభతో సజావుగా సాగుతోందని, ఏ ఒక్క భక్తునికీ ఎలాంటి ఇబ్బందిలేకుండా చాలా పకడ్బందీగా చేసిన ఏర్పాట్లు మంచి ఫలితాలు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ భవానీ దీక్షా విరమణల కార్యక్రమాన్ని పరిశీలించారు. తొలుత మోడల్ గెస్ట్‌హౌస్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించి.. సీసీటీవీలు, డ్రోన్ విజువల్స్‌ను పరిశీలించారు. తక్షణ స్పందన వ్యవస్థ ద్వారా సమస్యలను ఎలా త్వరితగతిన చక్కదిద్దవచ్చనే దానిపై వివిధ శాఖల అధికారులకు సూచనలు చేశారు. అనంతరం క్యూలైన్లను పరిశీలించి.. భవానీ భక్తులతో మాట్లాడారు. ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు ఒకవేళ తప్పిపోతే వారి జాడను వెంటనే తెలుసుకునేందుకు ఈసారి దుర్గమ్మ ఆలయం అందుబాటులోకి తెచ్చిన చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎస్) పనితీరును పరిశీలించారు. స్వయంగా చిన్నారుల చేతికి క్యూఆర్ కోడ్ బ్యాండ్ వేశారు. ఘాట్లు, క్యూ లైన్లు, నిరీక్షణ గదులు, దర్శనం, ప్రసాదం కౌంటర్లు, హెూమ గుండాలు, గిరి ప్రదక్షిణ, అన్న ప్రసాదం పంపిణీ పాయింట్ల వద్ద రద్దీని, భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. డ్రోన్ దృశ్యాలను నిరంతరం పరిశీలిస్తూ క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారమిచ్చి, పరిస్థితులను చక్కదిద్దుతున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సూచిక బోర్డులు, పబ్లిక్ అడ్రెసింగ్ వ్యవస్థ ద్వారా నిరంతర సూచనలు ఇస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ఆలయ ఈవో కేఎస్ రామరావు, ఉప కార్యనిర్వహణ అధికారి రత్నరాజు తదితరులు పెద్దఎత్తున తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షిస్తున్నారు.

# నడుచుకొంటూ కొండపైకి

అల్లూరి సీతారామరాజు జిల్లా 21 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని బల్లగరువు, గుమ్మంతి గ్రామాల్లో పర్యటించి గిరిజనులతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు . బల్లగరువు కొండపై ఉన్న గిరిజనులను కలుసుకునేందుకు నడుచుకొంటూ వెళ్ళారు.



# కుప్పం విజన్ తో అభివృద్ధి పరుగులు




కుప్పం,21 డిసెంబర్ (క్రాంతిన్యూస్ ): ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ తో కుప్పంలో అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయమని నారా భువనేశ్వరి అన్నారు. గత ఐదేళ్ల పాలనలో చిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే సామర్థ్యం చంద్రబాబు కి మాత్రమే ఉందని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. 3వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా రామకుప్పం మండలంలో భువనేశ్వరి విస్తృతంగా పర్యటించారు. మొద్దులవంక గ్రామం, గాంధీనగర్ లో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. దారిపొడవునా పూలి పరిచి, డప్పు వాయిద్యాలు, జానపద గీతాలతో గ్రామస్థులు,టీడీపీ కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం విజలాపురంలోని కస్తూర్బా పాఠశాలను భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

**కుప్పం అభివృద్ధి మా ధ్యేయం:**

చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కుప్పం గురించే మాట్లాడుతూ ఉంటారు. నన్ను గెలిపించి ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేను అంటుంటారు. గత ఐదేళ్లూ కుప్పంలో అభివృద్ధి అనే మాట లేకుండా చేశారు. మీరు చంద్రబాబు ని గెలుపించుకుని అభివృద్ధికి బాటలు వేసుకున్నారు. రాబోయే ఐదేళ్లలో అభివృద్ధిలో కుప్పం దేశానికే ఆదర్శంగా నిలవబోతోంది.

**కుప్పం ప్రజల బాధ్యత మాది:**

చంద్రబాబు పై నమ్మకంతో రాష్ట్రాన్ని ఆయన చేతుల్లో పెట్టారు.మీరు ఆయనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటారు. రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతారు. ఆయన ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ ఉంటారు. ఆయనకు కుటంబం అంటే ప్రజలే . కుప్పం ను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా 'కడా' అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజ్ నిర్మాణం కోసం రూ. 110 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం, గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా ఏరియా ఆస్పత్రుల మరమ్మతుల కోసం రూ. 1కోటి 40 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కుప్పం మున్సిపాలిటీలో సుమారు వెయ్యి లైట్లు కొనుగోలు చేసి వీధి దీపాలను అమర్చారు. పేదల ఆకలి తీర్చేందుకు కుప్పంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు జరిగింది. వచ్చే ఏడాది జూలై నాటికి హంద్రినీవా పూర్తయితే అందరికీ నీటి కష్టాలు తీరుతాయి.

**మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తాం:**

మహిళలు తమకు అందివచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని చంద్రబాబు ఎప్పుడూ కోరుకుంటారు. డ్వాక్రా స్థాపించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. కుప్పంలో ఎలీవ్ ఏర్పాటు కాబోతోంది. దీని వల్ల మహిళలకు ఉపాధి లభించడంతో పాటు వారే నలుగురికి ఉపాధి కల్పించే పరిస్థితులు వస్తాయి. కుప్పం పరిసరాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ రాబోతున్నాయి. కుప్పంలో పరిశ్రమల రాకతో వలసలు శాశ్వతంగా ఆగిపోతాయి.

**అన్ని వర్గాలకు న్యాయం:**

చంద్రబాబు ని 8 సార్లు గెలిపించి మీ అక్కున చేర్చుకున్నారు. మీకు ఎంతచేసినా తక్కువే. పేదలకు ఇళ్లు నిర్మిస్తాము. డ్రైనేజ్ , తాగునీటి సమస్యలు తీరుస్తాం. బీసీ, మైనారిటీ వర్గాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించబోతున్నాము. ద్రవడ యూనిర్సవిటీలో జీతాలు అందక రెండేళ్లుగా సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. రూ. 2.8 కోట్ల పెండింగ్ త్వరలో విడుదల చేస్తాము. కుప్పంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తాము.

**కస్తూర్బా విద్యార్థులతో సహపంక్తి భోజనం:**

రామకుప్పం మండలం విజలాపురంలోని కస్తూర్బా విద్యాలయాన్ని నారా భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బాగా చదువుకుని ప్రయోజకులై తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు కంపెనీలు నడిపే స్థాయికి ఎదగాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యాచారాలు తగ్గాయని గంజాయి రక్కసిపై ఉక్కుపాదం మోపేందుకు చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. స్కూల్ లో అభివృద్ధి పనులపై వినతిపత్రం తీసుకున్నారు.

# గొంతు పెంచినా.. అరిచినా.. గీపెట్టినా..

# ఎవరు నమ్మరు

## - హరీష్ రావు

- అబద్ధాలు ఆడటానికి సిగ్గు ఉండాలి
- ఏడాది పాలనలో సీఎం రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోయింది
- రెండు గంటలు మాట్లాడినా తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరు
- ఒక్క స్కూల్ అయినా కట్టారా?
- ఫార్మా సిటీలో ఏ ఒక్క కంపెనీకి అయినా.. ఒక్క ఎకరమైనా కేటాయించామా?
- మాకేమో మైక్ ఇవ్వరు
- రుణమాఫీ చేయవద్దని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ లో రేవంత్ అబద్ధాలు
- ఇయ్యనిది నువ్వు.. ఎగ్గొట్టింది నువ్వు.. బీఆర్ఎస్ ఇవ్వద్దని అబద్ధాలు
- ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ
- నీకు చేతగాక.. బీఆర్ఎస్ మీద అబద్ధాలు
- పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.4.17 కోట్లు మాత్రమే
- అప్పులు అప్పులు అని చెప్పి.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎగ్గొట్టే ప్రయత్నం
- నీకు చేతగాక.. ప్రజల ముందుకు వెళ్లలేక బీఆర్ఎస్ మీద అబద్ధాలు
- ఎడిటర్లు, ఇంటెలెక్చువల్స్ అందర్నీ పిలిచి అప్పులపై మరో ప్రజెంటేషన్
- ప్రజా క్షేత్రంలో దోషిగా నిలబెడతా

హైదరాబాద్,21 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఏడాది పాలనలో సీఎం రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అందుకే గొంతు పెంచుకుని.. బిగ్గరగా మాట్లాడి.. నేనున్నానే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గొంతు పెంచినా.. అరిచినా.. గీపెట్టినా.. అల్లరి చేసినా.. రెండు గంటలు మాట్లాడినా తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ఎల్పీలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పని అయిపోయిందని అన్నారు. నీ చేతలతో చేయాలి తప్ప.. నీ మాటల గారడీతో ప్రజలను నమ్మించలేవని స్పష్టం చేశారు.

ఒక్క స్కూల్ అయినా కట్టారా అని ఇష్టమొచ్చినట్లు ఇవాళ ముఖ్యమంత్రి మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఏ నియోజకవర్గానికి పోదాం.. కట్టిన గిరిజన గురుకులాలు చూపిస్తాం.. మన ఊరి మన బడి పాఠశాలలు చూపిస్తాం.. ఇవాళ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో.. ఏ నియోజకవర్గానికి వెళ్లినా చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఫార్మా సిటీకి విలువైన భూములు సేకరించి.. అగ్గువకే మేం భూములు కేటాయించామని రేవంత్ రెడ్డి అంటున్నారని ప్రస్తావించారు. దీనిపై రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఫార్మా సిటీలో ఏ ఒక్క కంపెనీకి అయినా.. ఒక్క ఎకరమైనా కేటాయించామా అని ప్రశ్నించారు. కేటాయిస్తే ఎవరికి కేటాయించామో చెప్పాలని నిలదీశారు. కేటాయించిందే లేదు.. అగ్గువకే కేటాయించామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ఆడటానికి సిగ్గు ఉండాలని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఉపన్యాసంలో ప్రతి సబ్జెక్ట్‌లోనూ అబద్ధాలే చెప్పారని మండిపడ్డారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. మాకేమో మైక్ ఇవ్వరు.. సభా నాయకుడివి అని నీకు మైక్ ఇస్తే.. నోటికొచ్చినట్లు సొల్లు వాగి వెళ్లిపోయావని ఎద్దేవా చేశారు.

రుణమాఫీ చేయవద్దని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వద్దని బీఆర్ఎస్ అంటుందని రేవంత్ రెడ్డి అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. మాట్లాడటానికి సిగ్గుండాలని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వండి మహాప్రభో అని ముఖ్యమంత్రికి పలుసార్లు లెటర్లు రాసినం.. అసెంబ్లీలో మాట్లాడినం అని గుర్తుచేశారు. రుణమాఫీ వద్దని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వద్దని.. ఆర్ఆర్ఆర్ వద్దని.. సాగునీటి ప్రాజెక్టులు వద్దని బీఆర్ఎస్ చెప్పిందని ముఖ్యమంత్రి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. చోర్ ఉల్టా.. కొత్వాల్‌కే డాంటే అన్నట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందని విమర్శించారు. ఇయ్యనిది నువ్వు.. ఎగ్గొట్టింది నువ్వు.. ఇయ్యి మహాప్రభో అని రోజు వెంటపడుతుంది మేము అని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఇన్ని అబద్ధాలు ఆడే ముఖ్యమంత్రిని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. ముఖ్యమంత్రి చావు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లుగా ఉందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎట్లాగూ ఖతమవుతుందని అన్నారు. నీ గ్రాఫ్ ఏడాది పాలనలో పూర్తిగా పడిపోయిందని విమర్శించారు. అందుకే గొంతు పెంచుకుని, బిగ్గరగా మాట్లాడి.. నేను ఉన్నానని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నావని అన్నారు. గొంతు పెంచినా.. అరిచినా.. గీపెట్టినా.. అల్లరి చేసినా.. రెండు గంటలు మాట్లాడినా తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరని రేవంత్ రెడ్డికి స్పష్టం చేశారు. నీ పని అయిపోయిందని వ్యాఖ్యానించారు. చేతలతో చేయాలి తప్ప.. నీ మాటల గారడీతో ప్రజలు నమ్మరని అన్నారు. 2లక్షల రుణమాఫీ మీద క్లారిటీ ఇవ్వలేదు.. రైతు భరోసా మీద క్లారిటీ ఇవ్వలేదు.. ఇవాళ నువ్వు చెప్పిందేంటని మండిపడ్డారు. పంటల బీమాపై తుమ్మల నాగేశ్వరరావు చేతులెత్తేసిండని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ 11 కి.మీ.కు పైగా తవ్వామని అప్పటి ఇరిగేషన్ మంత్రిగా చెబుతున్నానని హరీశ్‌రావు అన్నారు. నల్గొండ జిల్లాకు కాళేశ్వరం జలాలు తీసుకొచ్చి, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లో పంటలు పండించి చూపించామని స్పష్టం చేశారు. నిన్న గాక మొన్న రేవంత్ రెడ్డి నల్గొండ వెళ్లి ప్రారంభించిన ఉదయసముద్రంలో నీళ్లు పోయించింది బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. నువ్వు ప్రారంభించిన మెడికల్ కాలేజీ కట్టించింది బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. నల్గొండ పోదామా? ఆలేరు పోదామా? భువనగిరి పోదామా? అని ముఖ్యమంత్రి అంటున్నారు.. కచ్చితంగా పోదామని హరీశ్‌రావు అన్నారు. ఈ మూసీ బాధలకు కాంగ్రెస్, టీడీపీ కాదా.. పోయి అడుగుదామని సవాలు విసిరారు.

50 ఏండ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏండ్ల టీడీపీ పాలనలోనే నల్గొండ, ఆలేరు, భువనగిరి ప్రజల బతుకులు ఆగమయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. దాన్ని బాగు చేసే పనిని తాము చేపట్టామని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో నాలుగైదు వేల కోట్లు ఖర్చు పెట్టి మూసీలోకి మురుగునీరు పోకుండా.. ఎస్టీపీలు చేపట్టింది బీఆర్ఎస్ అని తెలిపారు. కాళేశ్వరం నీళ్లు తీసుకొచ్చి మూసీలో గోదావరి జలాలు ప్రవహింపజేయడానికి ప్రణాళికలు చేసింది బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. గన్‌మెన్ లేకుండా లగచర్ల వస్తా అని అన్నావు కదా.. అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడదామని సవాలు విసిరారు. మూసీ ఎక్కడైతే ప్రారంభమవుతుందో.. అక్కడి నుంచి నల్గొండ దాకా నడుద్దామని అన్నారు.



తేదీ చెబితే మేం కూడా వస్తాం.. ఎన్ని రోజులు నడుద్దామో నడుద్దాం పదా అని సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ వేశారు. ఏదో అసెంబ్లీలో మైక్ ఉందని మాట్లాడటం కాదని అన్నారు.

### రాష్ట్ర అప్పులపై త్వరలోనే మరో ప్రజెంటేషన్ ఇస్తా

రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు ప్రచారాలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు మండిపడ్డారు. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.4.17 కోట్లు మాత్రమేనని మరోసారి స్పష్టం చేశారు. తాము కూడా గత ప్రభుత్వాలు వారసత్వంగా ఇచ్చిన అప్పులను కడుతూనే.. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అంతేతప్ప సీఎం రేవంత్ రెడ్డిలా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎగ్గొట్టలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ఎల్పీలో శనివారం హరీశ్‌రావు మాట్లాడుతూ.. నీకు చేతగాక.. బీఆర్ఎస్ మీద అబద్ధాలు చెబితే విడిచిపెట్టమని హెచ్చరించారు.

దబాయింపులతో జులుం చేసే ప్రయత్నం చేశారని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. క్లారిఫికేషన్ ఇచ్చేందుకు మైక్ అడిగినా.. ఇవ్వకుండా సభను వాయిదా వేసుకుని వెళ్లిపోయారని విమర్శించారు. అప్పుల గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని.. దానిపై క్లారిఫికేషన్‌కు మైక్ ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. అప్పుల గురించి ఒక జోక్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. అప్పుల గురించి ఈ మంత్రులు ఎప్పుడెప్పుడు ఏమేమీ మాట్లాడారో పాత వీడియోలు తీసి.. ఒక్క దగ్గర వేసి చూపిస్తే వాళ్లకు సిగ్గొస్తుందని అన్నారు.

పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.4.17లక్షల కోట్లే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వారసత్వంగా 72 వేల కోట్ల అప్పు వచ్చిందని తాను అసెంబ్లీలో చెప్పానని తెలిపారు. అది 72వేల కోట్లు మాత్రమే కాదని అన్నారు. మీరు అధికారం తీసుకున్నప్పటికీ.. పాత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు అది ఆయన స్పష్టం చేశారు. పైగా 11 వేల కోట్లు కార్పొరేషన్లకు అప్పు ఉందని అన్నారు. అంటే 83వేల అప్పు ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 7 నుంచి మార్చి 31 వరకు చేసిన 15 వేల కోట్లు ఉందని అన్నారు. ఇదే లక్ష కోట్లు అవుతుందని పేర్కొన్నారు. ఇవేవీ అప్పుల చిట్టాలో కలపలేదని అన్నారు.

పదేండ్ల తర్వాత మీరు అధికారంలోకి వచ్చేసరికి కూడా రూ.72వేల కోట్ల అప్పు ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఈ పదేండ్లలో పాత కాంగ్రెస్ ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిన అప్పులకు మిత్తీల రూపంలో 3లక్షల కోట్లు కట్టామని పేర్కొన్నారు. మూడు లక్షల కోట్ల అప్పు కట్టుకుంటూనే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పారు. రైతుబంధు ఇచ్చాం.. రైతు బీమా ఇచ్చాం.. 2వేల పింఛన్ ఇచ్చాం.. కల్యాణలక్ష్మీ ఇచ్చాం.. కేసీఆర్ కిట్ ఇచ్చాం.. ప్రాజెక్టులు కట్టాం.. మంచినీళ్లు ఇచ్చాం.. సబ్‌స్టేషన్లు కట్టాం.. 24 గంటల కరెంట్ ఇచ్చామని గుర్తుచేశారు. నీలెక్క అప్పులు అప్పులు అని చెప్పి.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎగ్గొట్టే ప్రయత్నం చేయలేదని స్పష్టం చేశారు.

నీకు చేతగాక.. ప్రజల ముందుకు వెళ్లలేక బీఆర్ఎస్ మీద అబద్ధాలు చెప్పి తప్పించుకోవాలని ప్రయత్నిస్తే విడిచిపెట్టమని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు. త్వరలోనే ఎడిటర్లు, ఇంటెలెక్చువల్స్ అందర్నీ పిలిచి ఈ అప్పులపై మరో ప్రజెంటేషన్ ఇస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చెబుతున్న అబద్ధాలను బయటపెట్టి.. ప్రజా క్షేత్రంలో నిలబెడతామని అన్నారు.

# కిల్కారి యాప్ తో గర్భిణీ కి ప్రయోజనం

## -డాక్టర్ ఇందిరా



పెనుగంచిప్రోలు,21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మొబైల్ ఫోన్లో కిల్కారి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవడం వల్ల గర్భిణికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇందిరా అన్నారు. గురువారం పెనుగంచిప్రోలు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, శిశు ఆరోగ్యం, వ్యాధినిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ, కుటుంబ సంక్షేమం పై సమగ్ర సందేశాలు కిల్కారి యాప్ ద్వారా వినవచ్చన్నారు. మహిళ గర్భం దాల్చిన నాలుగవ నెల నుంచి పాలిచ్చే తల్లుల వరకు బిడ్డకు ఏడాది వయస్సు వచ్చేవరకు 72 సార్లు వాయిస్ కాల్స్ సందేశాలు వచ్చేలా కిల్కారి కార్యక్రమాన్ని డిజైన్ చేశారని చెప్పారు. ప్రతి ఆశా కార్యకర్త గర్భిణి మొబైల్ ఫోన్లో కిల్కార్ యాప్ డౌన్లోడ్ చేయించాలని తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ తెలుసుకుని అబార్షన్లు చేయించుకోవడం చట్టరీత్యా నేరమవుతుందన్నారు. నిత్ర, పురుషుల లింగ నిష్పత్తిలో అసహజ పెరుగుదలకు దారి తీస్తుందన్నారు. పీసీ పీఎన్డీటీ చట్టంపై, గర్భస్థ శిశువులపై లింగ వివక్షకు వ్యతిరేకంగా మహిళా సమాఖ్య సమావేశాల్లో మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డేవిడ్ రాజ్, వైద్యాధికారిని ఇందిరా, వేరోనికా, ఆరోగ్య విద్యాబోధకులు లలిత, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు

## జిల్లా వైద్య అధికారిగా రజిత బాధ్యతల స్వీకరణ



సిరిసిల్ల,21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎఫ్ ఏ సీ గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ట్రైన్ ప్రయాణికులకు అలర్ట్..

### ఈనెల 25 నుంచి జనవరి 9 వరకు పలు రైళ్లు రద్దు



న్యూస్ డెస్క్,21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ నుంచి రాకపోకలు సాగించే ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే అలర్ట్ జారీ చేసింది. ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా పలు ట్రైన్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మరికొన్ని ట్రైన్లను పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. కాజీపేట-కొండపల్లి సెక్షన్‌లోని మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద ప్రస్తుతం మూడో రైల్వే లైను నిర్మాణంలో ఉందన్నారు. ఇందులో భాగంగా చేపట్టనున్న నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నడిచే పలు ట్రైన్లను రద్దు చేసశారు. ఈ నెల 25 నుంచి జనవరి 9 వరకు పలు ట్రైన్ల రాకపోకలకు అంతరాయం కలగనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

**రద్దయిన ట్రైన్ల వివరాలు..**

డిసెంబరు 25- జనవరి 9 మధ్య.. డోర్నకల్-కాజీపేట మెమూ(07754), డోర్నకల్-విజయవాడ మెమూ(07755), కాజీపేట-డోర్నకల్ మెమూ(07753), విజయవాడ-భద్రాచలం రోడ్డు మెమూ(07979), భద్రాచలం రోడ్డు-విజయవాడ మెమూ(07278) విజయవాడ-డోర్నకల్ మెమూ(07756) ట్రైన్లు రద్దుచేశారు. డిసెంబరు 28, 29, జనవరి 02, 05, 07, 08, 09 తేదీల్లో.. ట్రైన్ నంబర్ 12705 గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్, ట్రైన్ నెంబర్ 12706 సికింద్రాబాద్-గుంటూరు ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్. డిసెంబరు 27, జనవరి 01, 04, 07, 08, 09 తేదీల్లో.. ట్రైన్ నంబరు 12713 విజయవాడ-సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్‌ప్రెస్, ట్రైన్ నెంబర్ 12714 సికింద్రాబాద్-విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు క్యాన్సిల్ చేశారు.

**పాక్షితంగా రద్దయిన ట్రైన్ల వివరాలు..**

డిసెంబరు 27- జనవరి 09 మధ్య ట్రైన్ నంబరు 17201 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ట్రైన్, గుంటూరు-కాజీపేట, ట్రైన్ నెంబర్ 17202 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కాజీపేట-గుంటూరు ట్రైన్‌ను రద్దు చేశారు. దూర ప్రాంతాల మధ్య నడిచే పలు ఎక్స్‌ప్రెస్ ట్రైన్లను డైవర్ట్ చేశారు. డిసెంబరు 27, 28, జనవరి 01, 04, 06, 07, 08 తేదీల్లో ట్రైన్ నెంబర్ 17406 ఆదిలాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను, జనవరి 07, 08, 09 తేదీల్లో ట్రైన్ నంబరు 20834 విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను రీ-షెడ్యూల్ చేశారు.

# ఆరోగ్య క్రాంతి



# చలికాలంలో వేడివేడి చాయ్, కాఫీలు తాగే బదులు బార్లీనీరు తాగితే ఈ 6 సమస్యలు దూరం

క్రాంతి న్యూస్ : బార్లీ మనందరికీ తెలిసే ఉంటుంది. ఈ నీటిని చాలా మంది ఎండాకాలంలో తాగుతారు. కానీ, ఈ నీటి వల్ల కలిగే లాభాల గురించి తెలిస్తే ప్రతి సీజన్‌లో కూడా తీసుకుంటారు. అవేంటంటే..బార్లీ.. వీటిలోని పోషకాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుంటారు. ఇందులో ఎక్కువగా డైటరీ ఫైబర్ అంటే బీటా గ్లూకాన్ ఉంటుంది. గోధుమలు, బియ్యంలో కంటే ఎక్కువ పోషకాలు ఇందులోనే ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల డయాబెటిస్, గుండె సమస్యలు, హైబీపి ఉన్నవారికి చాలా మంచిది. వీటి గొప్ప గుణాలు తెలుసు కాబట్టే సంవత్సరాల నుంచి దీనిని వారు తమ డైట్‌లో యాడ్ చేసుకున్నారు.

బార్లీ నీటిలో విటమిన్స్, మినరల్స్, ఫొలేట్, ఐరన్, కాపర్, మంగనీస్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని నేరుగా తాగడం ఇష్టం లేకపోతే ఇందులో నిమ్మరసం, తేనె కలిపి తీసుకోవచ్చు. ఈ నీటిని తీసుకోవడం వల్ల ఎలాంటి లాభాలున్నాయో తెలుసుకోండి.

డీటాక్స్ :

బార్లీ నీటిని తీసుకోవడం వల్ల డీటాక్సీఫికేషన్ జరుగుతుంది. దీని వల్ల ఓవరాల్ ఇమ్యూన్ సిస్టమ్ మెరుగ్గా మారుతుంది. ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. బాడీలోని వ్యాధికారక క్రిములన్నీ బయటికి వెళ్లిపోతాయి.

జీర్ణ సమస్యలు..

బార్లీ నీటిలో ఫైబర్ ఉంటుంది. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవ్వడమే కాకుండా బౌల్ మూమెంట్స్ బాగుంటాయి. ఈ నీటిని తీసుకోవడం వల్ల గట్ హెల్దీ



బ్యాక్టీరియాని పెంచుతుంది. దీంతో జీర్ణ సమస్యలు దూరమవ్వడమే కాకుండా మెటబాలిజం పెరుగుతుంది.

బ్లడ్ షుగర్..

బార్లీ వాటర్‌ని తీసుకుంటే గుడ్ బ్యాక్టీరియాని పెంచి బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గిస్తాయి. దీని వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ సరిగ్గా ఉంటాయి. అన్‌స్వీటెన్డ్ అయిన ఈ నీటిని తీసుకోవడం వల్ల ఒకేసారి బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగవు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ షుగర్ ఉన్నవారికి సమస్యలు లేకుండా చేస్తాయి.

గుండె ఆరోగ్యానికి..

బార్లీ నీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి మన బాడీలో కొలెస్ట్రాల్‌ని కరిగిస్తాయి. దీంతో పాటు ఆర్టరీ బ్లాకేజ్‌ని క్లియర్ చేస్తాయి. రెగ్యులర్‌గా తాగితే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. అదే విధంగా, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ఈ బార్లీ నీటిని తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీంతో బ్లాకేజీని క్లియర్ చేసి రక్త సరఫరాని మెరుగ్గా చేస్తాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించి ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

కిడ్నీల ఆరోగ్యానికి..

బార్లీ నీటిని తీసుకోవడం వల్ల పీహెచ్ లెవల్ సరిగా ఉంటుంది. దీని వల్ల కిడ్నీ సమస్యలు ముఖ్యంగా కిడ్నీ సమస్యలు రావు. ఈ నీటిని తీసుకోవడం వల్ల కిడ్నీలు క్లీన్ అవుతాయి. యూరిన్‌లో కాల్షియం శాతాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఈ నీటిని తీసుకుంటే కిడ్నీల పనితీరు మెరుగ్గా మారుతుంది. యూటీఐ వంటి సమస్యలు రావు. ఈ బార్లీని తీసుకోవడం వల్ల ట్రైగ్లిజరైడ్స్ తగ్గుతాయి. లో డెన్సిటీ లిపోప్రోటీన్ ఇంప్రూవుతుంది. ఈ నీటిని తీసుకోవడం వల్ల బాడీ హైడ్రేట్‌గా ఉంటుంది. ఈ నీరు బ్లడ్ ప్యూరిఫైయర్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా, లివర్‌ని డీటాక్స్ చేసే బేవరేజ్‌గా పనిచేస్తుంది. ఈ బార్లీ నీటిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ నుంచి బాడీని కాపాడతాయి. దీంతో మనకి ఎక్కువగా ఆరోగ్య సమస్యలు రావు.

ప్రెగ్నెన్సీ..

కొన్ని డ్రింక్స్ ప్రెగ్నెంట్స్ తీసుకోవద్దు. కానీ, ఈ నీటిని ప్రెగ్నెంట్స్ హ్యాపీగా తీసుకోవచ్చు. దీంతో మార్నింగ్ సిక్‌నెస్, మలబద్ధకం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఈ నీటిని తాగడం వల్ల ఉమ్మ నీరు కూడా పెరుగుతుంది. అయితే, ఈ నీటిని తాగే ముందు డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వడం మంచిది.

ఎలా చేయాలి..

ముప్పావు కప్పు బార్లీ గింజలు

2 నిమ్మకాయలుఅరకప్పు తేనె6 కప్పుల నీరు

తయారీ విధానం..

ముందుగా బార్లీని శుభ్రంగా కడగాలి. ఇప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో బార్లీ వేసి నిమ్మ చెక్కలు ఓ రకంగా చెప్పాలంటే రసం పిండి ఆ తొక్కలు తీసుకుండి. అందులోనే 6 కప్పుల నీరు వేయండి. మీడియం మంటపై వేడి చేయండి. వేడి అయిన తర్వాత 15 నుంచి 30 నిమిషాల వరకూ సిమ్‌లో పెట్టి మరిగించండి. ఇప్పుడు ఆ నీటిని మరిగించండి. గోరువెచ్చగా అయ్యా అందులో కొద్దిగా తేనె వేసి కలిపి తాగండి. ఇవేం ఇష్టం లేని వారు కేవలం బార్లీని శు భ్రంగా కడిగి 6 కప్పుల నీరు వేసి మరిగించి ఆ నీటిని తాగొచ్చు.

## ఈ ఆహారాలను తిని టీ అసలు తాగవద్దు..!

క్రాంతి న్యూస్ :ఉదయం చాలా మంది బ్రేక్ ఫాస్ట్ చేసిన వెంటనే టీ లేదా కాఫీ తాగుతారు. కొందరు ఉదయం పరగడుపునే టీ, కాఫీతో మొదలు పెడతారు. అలా తాగనిదే వారికి రోజు గడిచినట్లు అనిపించదు. ఇంకా కొందరు రోజు మొత్తం మీద టీ, కాఫీలను అదే పనిగా తాగుతూనే ఉంటారు. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసిన తరువాత టీ లేదా కాఫీలను తాగేవారు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తిన్న తరువాత టీ లేదా కాఫీ తాగకూడదు. మనలో చాలా మందికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ కొన్ని బ్రేక్‌ఫాస్ట్‌లను తింటే మాత్రం ఈ రెండింటినీ అసలు తాగవద్దు.

పరాఠాలు..

ఉదయం చాలా మంది పరాఠాలను తింటుంటారు. ఇది చాలా హెవీ అయిన బ్రేక్‌ఫాస్ట్. అయితే పరాఠాలను తిన్న తరువాత టీ లేదా కాఫీ తాగకూడదు. తాగితే మన శరీరం మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శోషించుకోలేదు. దీంతో ఐరన్ లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాగే పరాఠా చాలా హెవీ ఫుడ్ కిందకు వస్తుంది. కనుక ఉదయం పరాఠాలను తిన్న వెంటనే నిద్ర వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక ఉదయం పరాఠాలను తీసుకోరాదు. తిన్నా కూడా టీ తాగరాదు. ఇక చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వైట్ బ్రెడ్‌ను తింటుంటారు. దీన్ని తరువాత వెంటనే టీ లేదా



కాఫీ తాగుతారు. అయితే ఇలా తాగడం వల్ల షుగర్ లెవల్స్ విపరీతంగా పెరిగిపోతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. దీర్ఘకాలంలో ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణం అవుతుంది. కనుక వైట్ బ్రెడ్‌ను తిన్న వెంటనే టీ లేదా కాఫీ తాగకూడదు.


చాక్లెట్లు..

ఉదయం కొందరు చాక్లెట్లను తింటుంటారు. తరువాత టీ లేదా కాఫీ తాగుతారు. వాస్తవానికి వీటిని రెండింటినీ వెంట వెంటనే తినడం అంత మంచిది కాదు. జీర్ణ వ్యవస్థలో అసౌకర్యం ఏర్పడుతుంది. పొట్టంతా అసౌకర్యంగా ఉంటుంది. కొందరికి అలర్జీలు కూడా అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ కాంబినేషన్ కూడా పనికిరాదు. అలాగే కొందరు చక్కెర, మైదా అధికంగా ఉండే కార్న్ ఫ్లేక్స్ వంటి సిరియల్స్‌ను అధికంగా తింటుంటారు. తరువాత టీ, కాఫీ తాగుతారు. ఇలా చేసినా కూడా మనకు అనారోగ్యకరమే. ఈ కాంబినేషన్ వల్ల కూడా టైప్ 2 డయాబెటిస్ వచ్చే చాన్స్ ఉంటుంది. కనుక వీటిని తిన్న వెంటనే కూడా టీ, కాఫీలను తాగరాదు.

అరటి పండ్లు..

ఉదయం కొందరు అరటి పండ్లను తిన్న తరువాత టీ, కాఫీలను తాగుతుంటారు. కానీ ఈ కాంబినేషన్ కూడా పనికిరాదు. ఈ రెండింటినీ వెంట వెంటనే తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థలో అసౌకర్యం ఏర్పడుతుంది. పొట్టంతా ఉబ్బరంగా ఉన్నట్లు అని పిస్తుంది. కొందరికి కడుపులో నొప్పి వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. కనుక వీటిని కూడా కలిపి తీసుకోరాదు. అలాగే నిమ్మజాతికి చెందిన పండ్లను తిన్న వెంటనే కూడా టీ, కాఫీలను తాగకూడదు. ఈ ఫుడ్ కాంబినేషన్ కూడా పొట్టలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అదేవిధంగా ఉదయం వేపుళ్లను తినడం వల్ల పొట్టలో హెవీగా ఉండి అసౌకర్యం ఏర్పడుతుంది. అలాంటప్పుడు టీ లేదా కాఫీ తాగితే అసౌకర్యం మరింత పెరుగుతుంది. కనుక ఈ ఆహారాలను కూడా కలిపి తీసుకోరాదు. ఇలా పలు ఆహారాలను తిన్న వెంటనే టీ లేదా కాఫీ తాగడం మానుకోవాలి. లేదంటే అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది.

## శ్వాసకోశ సమస్యలను అరికట్టే 5 మూలికలు



క్రాంతి న్యూస్ :శీతాకాలంలో చాలామంది శ్వాసకోశ సమస్యలను ఎదుర్కొంటుంటారు. మూలికల యొక్క వైద్యం లక్షణాలు సాధారణ శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేస్తాయి. హానికరమైన టాక్సిన్స్, కాలుష్య కారకాల నుండి ఊపిరితిత్తులను రక్షిస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

అల్లం శ్వాసకోశ కండరాలను సడలించడం, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరిచే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. పుదీన ఊపిరితిత్తులను శు భ్రపరచడంలో సహాయపడే శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ ప్రభావాలను కలిగి ఉంటుంది.పసుపు ఊపిరితిత్తులను శు భ్రపరచడంలో సహాయపడే శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ ప్రభావాలను కలిగి ఉంటుంది.తులసి లోని ఫైటోకెమికల్స్ శ్వాసనాళ మార్గాలలో వాపును తగ్గించగలవు, తులసి ఆకులను నేరుగా లేదా టీ కషాయంగా తీసుకోవచ్చు. అతిమధురం శ్వాసకోశ ఆరోగ్యం, జీర్ణక్రియకు తోడ్పడే ఎక్స్‌పెక్టరెంట్ లక్షణాలను కలిగి ఉంది.

# గంటల్లో జైలు - బెయిలు!

**-చట్టానికి దగ్గర చుట్టాలు డబ్బున్నోళ్ళు**
**-ఇవన్నీ పేదోళ్ళకు మినహాయింపు**
**-చట్టమా? నీకు శతకోటి “దండా”లు.**

బెయిల్ కు అర్హత ఉండి కూడా, విడిపించే వారు లేక లక్షలాది మంది జైళ్ళలో ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారు. చట్టమా? నీకు శతకోటి “దండా”లు.

ధనం, పరపతి, హోదా, కులం, మతం, ప్రాంతం, ఉన్నత స్థానం, అధికారం%ౌ% ఇవన్నీ చట్టానికి దగ్గర చుట్టాలు. ఇవేవీ లేనివాళ్ళు మట్టిలో కొట్టుకుపోవలసిందే.

దేశంలోని కోర్టుల్లో 4.5 కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయి. అయినా సరే, అల్లు అర్జున్ విషయంలో కోర్టులు వేగవంతంగా/యమ స్పీడుగా పని చేశాయి. ఒక కోర్టు 15 రోజుల రిమాండ్ వేస్తే, ఆ వెంటనే మరో కోర్టు బెయిల్ ఇచ్చేసింది. కోర్టే కాదు, పోలీసు వ్యవస్థ కూడా వేగవంతంగా/జెట్ స్పీడులో పని చేసింది.

అల్లు అర్జున్ కోసం వందలాది పోలీసులు, వందలాది ప్రభుత్వ సిబ్బంది, రాష్ట్రంలోనే రెండు పెద్ద కోర్టులు ఈరోజు మొత్తం పని చేశాయి. అల్లు అర్జున్ కి ఇచ్చిన ఈ సమయంలో సగం సమయం ఇచ్చినా దేశంలోని కోర్టుల్లో అన్ని కోట్ల కేసులు పెండింగులో ఉండేవి కావు.

అందుకే...

ఒక మహిళ మరణించింది ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఉన్నారు

## చట్టమా నీకు శతకోటి వందనాలు




# ఉత్తరాంధ్రలో వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



విజయవాడ,21 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని,వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం అదేశించారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# అంబేద్కర్ భారతదేశానికి ఆధునిక దేవుడు...!

చిట్యాల,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): పార్లమెంటులో భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవితో పాటు బిజెపి పార్టీ నుండి తక్షణమే తొలగించాలని అమిత్ షాపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం హోం శాఖ మంత్రి పదవిలో ఉండి సిగ్గు లేకుండా ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ను అవహేళన చేస్తూ హోంమంత్రి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు పదేపదే అంబేద్కర్ అని ఎన్నిసార్లు స్మరించుకుంటారు ఆ పేరుకు బదులు ఏదో ఒక హిందూ దేవుళ్లను స్మరిస్తే మీకు ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుందని హేళనగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రూపొందించిన ప్రకారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా అందరూ పదవులను చేపట్టారని ఖబర్దార్ అమీషానీ మాటలను వెనక్కి తీసుకో నీకు ఇష్టం లేకపోతే అంబేద్కర్ పేరు పిలువకు భారతదేశంలో బడుగు బలహీన వర్గాలు ఆ మహనీయుని ఆలోచనలు ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగిస్తున్నామని మా దేవుడు అంబేద్కర్ అని భారతదేశ ఆధునిక దేవుడని ఈ దేశానికి రక్ష అంబేద్కర్ అని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను తొలగించే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# డ్యాన్స్ లో నే కాదు - సాయం లో ను మిన్న

**ఫుట్ పాత్ పై దుర్భర జీవనం సాగిస్తున్న వ్యక్తికి కిరణ్ కుమార్ ఔదార్యం.**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): కొత్తగూడెంలో ఫుట్ పాత్ పై దుర్భర జీవనం సాగిస్తున్న రాంబాబు అనే వ్యక్తి కి కాళ్ళకు ఇన్ఫెక్షన్ వల్ల ప్రాణాపాయ స్థితిలో వున్న అభాగ్యునికి కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ కిరణ్ కుమార్ గండికోట ప్రాథమిక వైద్య చికిత్స అందేలా చూడడమే కాకుండా నెలకు సరిపడా మందులు ఉచితంగా అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యునికి నిర్భాగ్యుని పరిస్థితి వివరించి ప్రాథమిక చికిత్స అందేలా చూడడమే కాకుండా నెలకు సరిపడా ఖరీదైన మందులను ఉచితంగా అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు.ఉచితంగా ప్రాథమిక వైద్య చికిత్స అందించిన శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ వైద్యునికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి దీన స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడానికి , మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కిరణ్ కుమార్ గండికోట కోరారు.

# అన్నపురెడ్డిపల్లి లోని తెలంగాణ సాంఘీక,సంక్షేమ బాలురా ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



అన్నపురెడ్డిపల్లి,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి లో తరగతి గదులను,హాస్టల్ గదులను మరియు వంటశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లి లోని సాంఘిక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి,విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు.చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా



అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



ములుగు డిసెంబర్( క్రాంతి న్యూస్ : టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో శనివారం టిఎన్జివో స్ భవన్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోలురాజు మాట్లాడుతూ శాంతి, అహింసా ప్రతిరూపమైన యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగను ఉద్యోగస్తులు అందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, కేక్ కట్ చేసి క్రైస్తవ మతస్తులందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, హే కుమారస్వామి వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రావు, ములుగు సిటీ యూనియన్ కార్యదర్శి ప్రదీప్, శ్రీవాణి జైసింత , కవిత ప్రనూష , స్నేహ, రవళి టిఎన్ న్యూస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నేను సైతం మీ సేవలో పాలుపంచుకున్న ఎస్ఐ రాజేష్ రెడ్డి



చెన్నరావుపెట,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): చెన్నారావుపేట నర్సంపేట ప్రధాన రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడుతుండడంతో. అది గమనించిన చెన్నారావుపేట. ఎస్ ఐ రాజేష్ రెడ్డి మరియు పోలీసులు సిబ్బందితో కలిసి గుంతల్లో సిమెంట్ కాంక్రీట్ వేయించి గుంతలను పూడ్చారు చూసిన ప్రయాణికులు సంతోషించారు

# బిఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్,**



కాటారం,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా శనివారం రోజున కాటారం మండలంలోని పత్రిక విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ. మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశం లో భారత రాజ్యాంగం రాసినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా యావత్ భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని. ప్రపంచ దేశాల కు దిక్సూచి లాగా రాజ్యాంగ రచన చేసి మన భారత దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర సామ్యవాద సెక్యులర్ దేశంగా భారతదేశ ఉండాలని రాజ్యాంగ రచన చేస్తే నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ గారి పేరు పదేపదే అనడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని అదే దేవుని పేరు తెలిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తుందని దేశంలో మత చాందసవాదులు మనుధర్మ శాస్త్ర వాదులు మాట్లాడే మాటలు మాట్లాడి రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ గారిని అవమానించడం అమిత్ షా గారి అహంకారానికి నిదర్శనం అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్ షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించి నట్టేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి బిజెపి ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిషా గారిని వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రజలు,ప్రజాస్వామిక వాదులు బిజెపి పార్టీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను ప్రతి ఒక్కరు ఖండించాలని ,భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజలను, మనువాదుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పీక కిరణ్ అన్నారు.

# అడవి జంతువుల కోసం ఏర్పాటుచేసిన కరెంటు తీగ తగిలి వ్యక్తి మృతి....!

**కేసు నమోదు...**

చిట్యాల,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన లోకిని గణేష్ 24 సంవత్సరాల గల వ్యక్తి చిట్యాల మండలం లో నివెంచరామి గ్రామానికి శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో పని నిమిత్తం వెళ్లాడని ఈరోజు ఉదయం ఏడు గంటల సమయంలో వాట్సఅప్ గ్రూపులలో తన భర్త లాగే ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని చూసి వెతుక్కుంటూ వెంచరామి గ్రామానికి వెళ్ళగా అక్కడ తన భర్త కింద పడిపోయి చనిపోయి ఉన్నాడని పక్కనే అడవి జంతువుల కోసం ఏర్పాటుచేసిన ఇనుప కరెంటు వైర్లు ఉన్నాయని ఆ పక్కనే ఒక అడవి పంది చనిపోయి ఉందని మృతుడి భార్య అయిన లోకిని అపర్ణ దరఖాస్తు ఇవ్వగా చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ ఎస్సై శ్రావణ్ కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు మృతుడి భార్య అయిన అపర్ణ ఫిర్యాదు మేరకు చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతుడికి ఎనిమిది సంవత్సరాల క్రితం పెళ్లయి ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు.

KR TV మన క్రాంతి





# సినిమా న్యూస్

# 'బలగం' తర్వాత నాపై ఒత్తిడి పెరిగింది

**- వేణు ఎల్దండి**



మూవీ న్యూస్,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ):చిన్నసినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'బలగం' . తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కమెడియన్ వేణు ఎల్దండి దర్శకత్వం (డెబ్యూ) వహించిన ఈ చిత్రంలో ప్రియదర్శి , కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా అనంతరం అందరిచూపు దర్శకుడు వేణుపై పడిన విషయం తెలిసిందే. బలగం లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వేణు ఎలాంటి సినిమా తీయబోతున్నాడు అని సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తుండగా.. తన తర్వాతి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' అంటూ అందరికి షాక్ ఇచ్చాడు. అయితే 'ఎల్లమ్మ' అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎలా ఉండబోతుంది ఎవరు లీడ్ రోల్ చేయబోతున్నారు అనేది సస్పెన్స్‌గా మారింది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు దర్శకుడు వేణు. మీడియాతో మాట్లాడుతూ.."బలగం సినిమా హిట్ అయిన తర్వాత నా బాధ్యత మరింత పెరిగింది. అయితే అందరూ అనుకున్నట్లే బలగం తర్వాత వేణు ఏం తీస్తున్నాడు అనే ఒత్తిడి అయితే ఉంది. ఆ ప్రెషర్‌నే బాధ్యతలాగా ఫీల్ అవుతున్నాను. ఈ సినిమా వలన అందరూ ఫస్ట్ నన్ను ప్రేమించారు. ఇప్పుడు గౌరవిస్తున్నారు. దీన్ని మళ్లీ నిలుపుకోవాలని గ్యాప్ తీసుకుంటున్నాను. అందుకే ఎల్లమ్మ కథ లేట్ అవుతుంది. ఈ సినిమాలో కల్చర్ ఉంటది.. ఎమోషన్ ఉంటుంది. ఈ సినిమాపై న్యూ ఇయర్‌లో అప్‌డేట్ ఇస్తాము. దిల్ రాజు గారు ఈ సినిమాను నిర్మించబోతున్నారు" అంటూ వేణు చెప్పుకొచ్చాడు.

# నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది : రామ్ చరణ్



మూవీ న్యూస్,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ): గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ -శంకర్ - దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకొచ్చాడు.

# రాంగోపాల్‌వర్మకు నోటీసులు

మూవీ న్యూస్,21 డిసెంబర్( క్రాంతి న్యూస్):సినీ దర్శకుడు రాం గోపాల్ వర్మపై ఏపీ ఫైబర్‌నెట్ నోటీసులు జారీ చేసింది. వైసీపీ హయాంలో రాం గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన 'వ్యూహం' సినిమాకు ఫైబర్ నెట్ నుంచి రూ.1.15 కోట్లు లబ్ధిపొందారంటూ ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ సంస్థ శనివారం మధ్యాహ్నం నోటీసులు జారీ చేసింది. ఆర్జీవీతో పాటు అప్పటి ఫైబర్ నెట్ ఎండీ, సహ పలువురికి నోటీసులు అందజేసింది. ఫైబర్ నెట్ నుంచి ఒక వ్యక్తి సినిమా చూస్తే కేవలం వంద రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అప్పటి వైసీపీ ప్రభుత్వం రూ.11 వేలు చొప్పున ఇవ్వడంపై నోటీసులు జారీ చేసింది. వ్యూహం సినిమాకు తగినన్ని వ్యూస్ లేకపోయినా ఫైబర్‌నెట్ నుంచి కోటీ 15 లక్షల రూపాయల మేర అనుచితంగా లబ్ధి పొందారని ఆరోపిస్తూ ఫైబర్‌నెట్ చైర్మన్ జి.వి.రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఫైబర్‌నెట్ ఎండీ సహ ఐదుగురికి నోటీసులిచ్చారు.నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినందున 15 రోజుల్లోపు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వ్యూహం సినిమాకు వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా రామ్‌గోపాల్‌వర్మతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. సినిమాకు కేవలం 1863 వ్యూస్ ఉన్నాయని ఈ లెక్కన ఒక్కో వ్యూస్‌కు రూ. 11 వేల చొప్పున నిబంధనలకు విరుద్ధంగా చెల్లించారని వివరించారు.రాజశేఖర్ రెడ్డి మరణించిన సమయం నుంచి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు 'వ్యూహం' చిత్రాన్ని తెరకెక్కించారు వర్మ. ఈ సినిమాలో కొన్ని సీన్స్ చంద్రబాబుతో పాటు మరికొందరి రాజకీయ నాయకుల పాత్రలు ఉన్నాయి.




# ఓ స్త్రీ న్యాయపోరాటం.. జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ



మూవీ న్యూస్,21 డిసెంబర్( క్రాంతి న్యూస్ ):మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సంతోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com